మనం

చిత్తూరు-నెల్లూరు-కడప


బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 16

ప్రజల చెంతకు పాలన



తిరుపతి, జనవరి 02, మనం న్యూస్ బ్యూరో: సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే అవసరం లేకుండా ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వచ్చి సమస్యల పరిష్కారానికే ఈ జన్మ భూమి %--% మా ఊరు అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమరనాధ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పాకాల మండలం నేంద్రగుంట వద్ద గల శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకొని మిగతా 2లో

నేడు పులివెందులలో సీఎం పర్యటన



కడప, జనవరి 2 మనం బ్యూరో న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు జిల్లాలోని పులివెందుల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి బుధవారం ఉదయం 10.25గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకొని ప్రత్యేక విమానంలో 10.30 గంటలకు కడప జిల్లాకు బయలుదేరతారు.ఉదయం 11.10గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 11.15కు ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం పార్నపల్లెలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు 11.45కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 12గంటలకు గండికోట రిజర్వాయర్ వద్దకు చేరుకుంటారు. అక్కడ లిఫ్టు ఇరిగేషన్ పనులను పరిశీలిస్తారు. మధ్యాహ్నం మిగతా 2లో

ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్

నెల్లూరు (క్రైం), మనం న్యూస్, జనవరి 02: నెల్లూరు పోలీసులు ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకున్నారు. సుమారు అర కోటి రూపాయల విలువ చేసే దుంగలను స్వాధీనం చేసుకున్నారు. 14 మంది అంతర్రాష్ట్ర, స్థానిక స్మగ్లర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 33 ఎర్రచందనం దుంగలు 554 కిలోలు వుంటాయని పోలీసు అధికారులు వెల్లడిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో యథేచ్ఛగా ఎర్రచందనం స్మగ్లర్లు అడవుల్లోని విలువైన రెడ్ శాండిల్‌ను స్మగ్లింగ్ చేస్తూనే వున్నారు. అంతర్రాష్ట్ర స్మగ్లర్లు ఈ ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నప్పటికీ పోలీసులు నిఘా పెట్టి స్మగ్లర్లను పట్టుకుం టూనే వున్నారు. ప్రపంచ మార్కెట్‌లో ఎర్రచందనం విలువ ఎక్కువగా వుండడంతో స్మగ్లర్లు తెగించి స్మగ్లింగ్‌కు పాల్పడుతూనే వున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు వుంటాయి. అయినప్పటికీ రోజు సెంటర్ స్ప్రెడ్‌లో..

నేడు పులివెందులలో సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

1 గంట నుంచి1.30 గంట వరకు విశ్రాంతి తీసుకుంటారు. తిరిగి 1.30 గంటలకు డెలివరి సస్టయిన్ పాయింట్ నుంచి మధ్యాహ్నం 1.35కు పార్నపల్లె హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి 1.45కు హెలికాప్టర్‌లో బయలుదేరి 1.50కు పులివెందుల చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన మధ్యాహ్నం 2 గంటలకు ద్యాన్‌చంద్ ప్లే గ్రౌండ్‌లో జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటల వరకు జన్మభూమి కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటారు.అక్కడ జరిగే బహిరంగ సబలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 4.35గంటలకు హెలిప్యాడ్ చేరుకొని 4.40కి హెలికాప్టర్‌నుంచి బయలుదేరి సాయంత్రం 5.10 కి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. సాయంత్రం 5.15కు కడప ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం 6 గంటలకు గన్నవరం చేరుకుంటారు.అక్కడ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి సాయంత్రం 6.30కు తన నివాస గృహానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రాజంపేట, జనవరి 2 (మనం న్యూస్) : వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని ఎంవిఐ రాజాబాబు అన్నారు. మంగళవారం ఎంవిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కంటే నేడు రోడ్డు ప్రమాదాలు ఘననీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠశాలలు, ఆటో డ్రైవర్‌లు, ఆర్‌టిసి డ్రైవర్‌లకు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కల్పించడం వల్ల చాలా మంది నేడు నిబంధనలు పాటిస్తున్నారన్నారు. ముఖ్యంగా హెల్మెట్‌ల వాడకం పెరిగిందన్నారు. అటు పోలీసులు, ఇటు తమ శాఖ సంయుక్తంగా వాహనాల తనిఖీలు చేపట్టడం వల్ల ప్రమాదాలు తగ్గాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుసుకొన్న చాలా మంది నేడు మద్యం సేవించి వాహనాలు నడపడం తక్కువగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం డిసెంబరు 31న వాహన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారని కాని ఈ సంవత్సరం డిఎస్‌పి లక్ష్మీనారాయణ, సిఐలు, పోలీసు సిబ్బంది ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేయడంతో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు కానరాలేదన్నారు. అయితే ఒక వ్యక్తి మాత్రం వాహనంలో వెళుతూ వెనక్కు పడి మృతి చెందాడు. రాబోవు రోజుల్లో రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గుముఖం పట్టేందుకు ప్రభుత్వం హైవే పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయబోతుందన్నారు.

సంక్షేమ పథకాలే టీడీపీ విజయానికి సోపానాలు

ఏర్పేడు, జనవరి 02, మనం న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే టిడిపి గెలుపు సోపానాలని రాష్ట్ర టిడిపి బీసీ జనరల్ సెక్రెట్టరీ రెడ్డి గురువారెడ్డి పేర్కొన్నారు. మండలంలో పల్లం, చింతలపాళ్యం, అముడూరు, రాజులపాళ్ళెం, గ్రామంలో మంగళవారం 5వ విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షులు సైనేరి పొన్నారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపట్టి రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదుగుతున్నార న్నారు. పల్లం గ్రామసభలో ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు మాట్లాడుతూ తమ పంచాయతీలో నిరుపేదల గత నాలుగు సంవత్సరాలుగా ఇళ్ళు కోసం ధరకాస్తు చేసుకుంటే మాలాంటి నిరుపేదలను పక్కన పెట్టి టిడిపి నాయకులే అధికారంలో మంజూరుఏ చేయించుకుంటున్నారని ఆరోపించారు. పింఛన్లు, రేషన్లు ఇతర వాటి కోసం అధికారుల కార్యాలయాలు చుట్టూ తిరిగితే సమాధానం ఇవ్వడం లేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. తాహసిల్దార్ శేషగిరిరావు కలుగచేసుకుని సర్ధిచెప్పారు. సమస్యలు లేకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామన్నారు. అనంతరం నాలుగు పంచాయతీలలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను రెవిన్యూ అధికారులు పంపిణీ చేశాం. ఇళ్ళు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ళ పట్టాల కోసం అర్జీలను అధికారులకు అందచేశారు. నాగమణి, ఎంపిడీవో చిన్నరెడ్డెప్ప, జూపార్కు డైరెక్టర్ శివకుమార్, హోసింగ్ ఎఇ రవి వర్మ, మండల విద్యాధికారిణి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



ప్రజల చెంతకు పాలన



(మొదటి పేజీ తరువాయి)

గాదంకి పంచాయతి జన్మభూమి %--% మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మంత్రి ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సంక్షేమం - అభివ ద్ధి రెండూ సమర్థవంతంగా మనకు అందిస్తున్నారని అన్నారు. గడచిన 3 సంవత్సరాలలో వ్యక్తిగత , సామాజిక భద్రత పై ద ష్టి సారించి 16 వేల కోట్లు లోటుతో నవ్యాంధ్ర ఏర్పడితే ఒక్క గాదంకి పంచాయతి లో రూ. 6 కోట్లు తో అభివ ద్ధి చేసారని, స్వాతంత్రం వచ్చిన తరువాత ఇంతటి అభివ ద్ధి ఎక్కడ కూడా జరిగి ఉండదనేది సత్యం అన్నారు. రైతు ఉపశమనం రూ. 24 వేల కోట్లు వడ్డీ తో సహా ఇప్పటికే 3 విడతలు రైతులు ఖాతాలకు అందిందింది అన్నారు. రాష్ట్రమంతా 46 లక్షల మందికి పింఛన్లు ఇలా చెప్పినవన్నీ చేస్తున్నాము. దీపం పేరుతొ మహిళకు గ్యాస్ ఇచ్చాము . ఆత్మా గౌరవం పేరుతొ మరుగు దొడ్లు నిర్మాణం చేపట్టడం అన్నారు. జిల్లాలో రాబోవు మార్చి నాటికి ఓ డి ఎఫ్ ప్రకటించాలి, గాదంకి పంచాయతి నేడు ఓ డి ఎఫ్ గా ప్రకటించడం ఏంతో సంతోషం గా వుందని అన్నారు ఎస్ సి, ఎస్ టి , బి సి , మైనారిటీ , కాపు, క్రిస్టియన్ లకు రుణాలు మంజూరు వంటివి చేస్తున్నామని అన్నారు. త్వరలో నిరుద్యోగ బృతి యువతకు కల్పించబోతున్నామని అన్నారు. పంచాయతి రాజ్ శాఖ మంత్రి లోకేష్ బాబు 2019 నాటికి అన్ని పంచాయితీలల్లో , నగరాల్లో లాగా ఎల్ ఈ డి వెలుగులు అందించనున్నారు. 2014 ముందు రైతులకు కరెంటు కష్టాలు ఉండేవి. రాత్రిళ్ళలో పొలాలకు వెళ్ళి ఏంతో మంది విద్యుత్ షాక్ , పాము కాటుకు మ తి చెందారు. ఇప్పుడా పరిస్థితి వేరు , నాణ్యమైన విద్యుత్ సరఫరా ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇస్తున్నారు అన్నారు. పరిశ్రమల స్థాపనకు రాయలసీమ అనువైనది , రాయితీలు ఇస్తున్నాము, నైపుణ్యం కోసం శిక్షణ ఇస్తున్నాము, ఉపాధి అవకాశాలు కల్పించి 2018 సంవత్సరాన్ని నారావారి సంవత్సరంగా రూపుదిద్దు కోబోతున్నది అన్నారు. ఇంతమంది ప్రజాప్రతినిధులు మీ వద్ద రావడం జరిగింది. వ్యక్తి గత, సామాజిక అభివ ద్ధి మీకు ఏమి కావాలో అడగాలని ప్రజలనుద్దేసించి అన్నారు. గత జన్మభూమిలో అందిన 56 అర్జీలు పరిష్కరించామని అన్నారు. జిల్లా కలెక్టర్ పి ఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా జన్మభూమిని నూతన వుత్సాహంతో జరుపుకొంటున్నాము. జిల్లాలో 1365 పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించాం, వారు 10 రోజులు మీ గ్రామంలో వుంటారు. సంక్షేమం అనే పేరున 10 రోజుల తరువాత గ్రామాలలో మార్పులు జరగాలనేదే జన్మభూమి ఉద్దేశం అన్నారు. ముఖ్యమంత్రి ఈ రోజు టెలి కానారేన్స్ లో ప్రతి గ్రామం 10 స్టార్ రెటింగ్ విధానంలో మౌలిక వసతులు కల్పనా జరగాలి అన్నారు. జిల్లాలో 13 వేల రేషన్ కార్డులు వున్నాయి, 37 వేల పించన్లు పంపిణి చేస్తున్నాము. జనవరి 11న 23 వేల మందికి ఉపాధి రుణాలు మంజూరు చేసి మండల కేంద్రంలో పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నాము అన్నారు. ప్రభుత్వం 90 శాతం చేస్తుంది. 10 శాతం దాతలు , గ్రామస్తులు చేస్తే బాద్యత పెరుగుతుంది. నా స్వంత గ్రామానికి నేను ఇది చేశామనే త ప్తి కలుగుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పిలుపు ఆనందం, ఆరోగ్యం, ఆదాయం లక్ష్యంగా పనిచేసి ప్రతి కుటుంబ ఆదాయం నెలకు పది వేలు అందించడమే లక్ష్యం అన్నారు.సభ ప్రారంభానికి ముందు రూ.23 లక్షల తో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభం, గాదంకి వినోద్ కుమార్ రైతు పొలంలో పంట సంజీవనికి శంఖుస్థాపన, గోపూజ చేసి పశు వైద్య శిబిరాన్ని ప్రారంభం, ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ లో గరిణేలకు శ్రీమంతాలు,చిన్న పిల్లలకు అన్నప్రాసన, ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ జన్మభూమి మావూరు కార్యక్రమంలో అనంతరం గ్రామాభివ ద్ధికి చేయూతనిచ్చిన యువతకు, మహిళా సంఘాలకు, నరేగాలో వంద పనిదినాలు చేసిన ఎకాబరం లను సన్మానించి చంద్రన్న సంక్రాంతి కానుకలు 796 మందికి, సహజ మరణం చెందిన కుటుంభానికి రూ.2 లక్షలు, చంద్రన స్కాలషిప్పులు రూ.1200 వంతున 50 మందికి, వద్దిలేని రుణాలు రూ.12 లక్షలు, రైతు ఉపసమనం క్రింద 83 మందికి పంపిణీ చేసారు. తుడ చైర్మన్ నరసింహ యాదవ్, జన్మభూమి స్పెషల్ అఫీషర్ హర్సవర్ధన్, జెసి గిరిశా, సబ్ కలెక్టర్ నిశాంత్ కుమార్ , అసిస్టెంట్ కలెక్టర్ కీర్తి, సభాధ్యక్షురాలుగా స్థానిక సర్పంచ్ మంజుల, జెడి సోషల్ వెలోర్ విజయకుమార్, పిడీలు ఐసిడీస్ ఉషాపనికర్, రవిప్రకాష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గోలవరంగా మారిన పోలవరం ప్రాజెక్టుః తులసీరెడ్డి

తిరుపతి కల్చరల్, జనవరి 02, మనం న్యూస్ః ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుచే నిర్మింపబడుతున్న పోలవరం ప్రాజెక్టు కాసుల కక్కుతికి కాంట్రిక్టర్ల కమీషన్‌ల వేధింపులతో గోలవరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసీ రెడ్డి దుయ్యబట్టారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు 1981లో నాటి ముఖ్యమంత్రి టి. అంజయ్య శంఖుస్థాపనచేశారు. నాటి నుండి నేటి వరకు ఈ ప్రాజెక్టు పనులు నత్తనడక నడుస్తున్నాయి. 2004వరకు ఏ ప్రభుత్వం కానీ, ఏ ముఖ్యమంత్రి కానీ ఈ ప్రాజెక్టు మంచి చెడు పట్టించుకోలేదు. 2004లో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దీనికి పరిపాలన ప్రారంభం చేశారు. 2004 నుండి 2014వరకు పోలవరం ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిధుల నుండి ఐదు వేల నూట ముప్పైరు కోట్లు ఖర్చుచేశారు. తత్ఫలితంగా కేంద్రం నుండి 90 శాతం అనుమతులు, ప్రధాన క్లియరన్స్ కూడా వచ్చాయి. ఇది జాతీయ ప్రాజెక్టు బహుళార్థక సాధక ప్రాజెక్టు. దీని ఖర్చు మొత్తం కేంద్రమే బరాయించాల్సి వస్తుంది. ఇది శ్రీకాకుళం నుండి చిత్తూరు జిల్లా వరకు సంబంధించింది. దీని వలన 7లక్షల 20వేల ఎకరాలకు నీరు అందుతుంది. ఉభయ గోదావరి జిల్లాలో పది లక్షల 13వేల ఏకరాలకు ఇది రిజర్వాయర్‌గా పనిచేస్తోంది. 540 గ్రామాలకు ఇరవై లక్షల మందికి మంచినీటిని అందిస్తుంది. విశాఖ పట్టణానికి, స్టీల్‌ప్లాంట్‌కు ఈనీరు వాడుకోవచ్చు. నదులు అనుసంధానం ద్వారా పోలవరం గుడి కాలువ గుండా గాలేరు, హంద్రీనీవాకు నీరు వస్తుంది. దీని ద్వారా 960 మెగావాట్ల జల విద్యుత్ లభిస్తోంది. ఇది ప్రకృతి మనకు ఇచ్చిన కానుక. కాంగ్రెస్ పార్టీకి మానసపుత్రిక. దీనిని 1941లోనే గోదావరి మీద కట్టాలని బ్రిటిష్ వాళ్ళు అనుకున్నారు. ఈ రోజుకి మేము అధికారంలో వుంటే ఏనాడో ఈ ప్రాజెక్టు పూర్తియ్యేది. చంద్రబాబు మనకు వ్యవసాయం దండగా అని గతంలో అన్నారు. కాబట్టే ఈ ప్రాజెక్టు పనులకు ఆలస్యం కలుగుతున్నది. కేంద్రం నేనే కడతామన్నది. దానికి చంద్రబాబు అడ్డుపడి కాసులకు కక్కుతిపడి, కాంట్రాక్టర్ కమీషన్‌లకు కక్కుతిపడి కేంద్రం నుండి ఈ ప్రాజెక్టు నిర్మాణం తీసుకున్నాడు. దాని కారణంగా ఈ ప్రాజెక్టు పనులు సాగడం లేదు. కేంద్రానికి, రాష్ట్రానికి అవగాహనా లోపం వల్ల ఈ ప్రాజెక్టు బోళవరం ప్రాజెక్టుగా మారింది. అయినప్పటికి 2018 సంవత్సరానికి ఈ ప్రాజెక్టు పూర్తిచేస్తాను అని చంద్రబాబు అంటాడు. అది ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించాడు? దీనికి ఎస్టిమేషన్ చంద్రబాబు 2017 ఆగస్టు 8న కేంద్రానికి పంపాడు. అది ఈరోజుకి అప్రూవల్ కాలేదు. దీనినే దృష్టిలో పెట్టుకుని ప్రజలకు చైతన్యం తులు చేయడానికి ఈ నెల 7 నుండి 9 వరకు ధవళేశ్వరం నుండి పోలవరం వరకు పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి యాదవ్ మహా పాదయాత్రను చేయబోతున్నారు. తరువాత 10వ తారీఖు నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సామూహిక సత్యాగ్రహం చేస్తారు. ముఖ్యంగా ఇందులో మా డిమాండ్స్ పోలవరం ప్రాజెక్టు, 2019 మార్చికల్లా పూర్తిచేయాలి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు నయా పైసా వాడరాదు. ఖర్చుమొత్తం కేంద్రమే బరాయించాలి. నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి. వాళ్ళకు పునరావాసం కల్పించాలి. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత వుండాలి. ఏదో తూతూ మంత్రంగా ప్రాజెక్టును పూర్తిచేయరాదు. అలా జరిగితే భవిష్యత్తులో జరిగే ఉపద్రవాలకు, పరిణామాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నైతిక భాద్యత వహించాల్సి వస్తుందని తులసీ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ప్రమీలమ్మ తదితరులుపాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరు కార్యక్రమం

తిరుపతి కార్పొరేషన్, జనవరి 02, మనం న్యూస్ః మంగళవారం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ వార్డులో గత పాత తిమ్మినాయుడు పాలెం పంచాయతి కార్యాలయంలో, 11వ వార్డు పి.కెలేఅవుట్ నందు, 21వ వార్డు కిరణ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, 31వ వార్డు గాంధీభవన్ ట్రస్టు కమీషనర్ బంగాళా ముందు, 41వ వార్డు చైతన్య స్కూల్ వరదరాజ నగర్‌లలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కమీషనర్ మరియు తిరుపతి నగర ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ తమ యొక్క కుటుంబ వికాసం మరియు సమాజ వికాసం కొరకు ఈ కార్యక్రమంను ఉపయోగించుకోవాలని తెలియచేశారు. ప్రజల తమ యొక్క ధరఖాస్తులను అధికారులకి ఇచ్చి వీలైనంత తొందరగా ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను పొందవచ్చున్నారు. నేడు 2, 12, 22, 32,42 వ వార్డులలో శివశక్తి కల్యాణ మండపం సప్తగిరి నగర్‌లోని ప్రాంతాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు.

జగన్ దృష్టికి పలమనేరు నియోజక వర్గ సమస్యలు



సమావేశంలో ప్రసంగిస్తున్న వెయస్సార్ సీపీ నాయకులు

పలమనేరు, జనవరి 2,(మనం న్యూస్): పలమనేరు నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసంకల్పం పాదయాత్రలో ఉన్న వెయస్ జగన్ దృష్టికి ఈనెల 4న తీసుకువెళ్ళుతున్నట్లు పలమనేరు వెయస్సార్ పార్టీ సమన్వయ కర్తలు సివి కుమార్, రాకేష్ రెడ్డి ప్రకటించారు.పట్టణ కన్వీనర్ మండి సుధా ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాటాడుతూ...ఈనెల 4వ తేదిన పీలేరు, పుంగనూరు మధ్యలో పలమనేరు నియోజక వర్గ కార్యకర్తలతో వెయస్ జగన్ ప్రత్యేక భేటి ఉందన్ని పలమనేరు నియోజక వర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై నివేదికలు అందజేస్తామని పాద యాత్ర తరువాత పలమనేరు నియోజక వర్గంలో వెయస్ జగన్ బస్సు యాత్ర ఉంటుందన్ని వారు తెలిపారు.బస్సు యాత్ర సందర్భంగా మానిఫెస్టోలో కీలక వరాలు ప్రకటిస్తారని తెలిపారు.ప్రజలకు అబ్దం హామీలు చెప్పటం తమ అధినేతకు రక్తంలో లేదన్ని ప్రజలను మోసం చేయడానికి తనకు ఇష్టం లేదని అందుకే 5వ విడత జన్మభూమిని తాము తమ పార్టీ వారు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశంలో బాలాజీ నాయుడు, యూత్ కన్వీనర్ అక్బర్, సోమశేఖర్ రెడ్డి, చిన్నరెడ్డి, మాజీ వెస్ యంపిపి చంద్రప్ప, ఆకుల గజేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజక వర్గ కన్వీనరు పాల్గొన్నారు.

జన్మభుమి మా ఊరు కార్యక్రమం యంపిపి సుచిత్ర ప్రకాష్, జెడ్పిసిఓ

- మండల స్పెషల్ ఆఫీసు నవిన్ ఆధ్వర్యంలో ప్రారంభం
- జిల్లాకు వరాలు కురిపిస్తున్న చంద్రబాబు నాయుడు
- జిల్లా, మండల ప్రజలు సద్వినియోగం చేసుకొండి



కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



బంగారుపాళ్యం, జనవరి 2,(మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ,జిల్లా, మండల ప్రజల కోసం ఎనలేని సేవలు చేసి అడిగిన నిరుపేదలకు వరాలు కురిపిస్తున్నారని మండల పరిషత్ యంపిపి యన్పి సుచిత్ర ప్రకాష్ మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బంగారుపాళ్యం మండలం మంగళపల్లి, జిలేడు పల్లి, తంబుగానిపల్లి, చికుర్పాపల్లి గ్రామ పంచాయితీల్లో చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఇందులో భాగంగా పెన్షన్, రేషన్ కార్డులు, యన్టిఆర్ గృహలు, నీరు, స్వచ్ఛ భారత్, 108, చంద్రన్న బీమ పథకంలో మరణించిన వారికి విశ్వనాథ్కు 5లక్షల రూపాయిలు చంద్రబీమా పథకం అందించారు.ఇందులో మంగళపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన విశ్వనాథ్కు వర్తించిందని అన్నారు.మంగళపల్లి గ్రామంలో సిసి రోడ్లకు గాను లక్షలు ఖర్చు పెట్టిందన్నారు.అలాగే జిలేడు పల్లి గ్రామంలో సిసి రోడ్లు, మండలంలోని యన్టిఆర్ గృహలు, రేషన్కార్డులు 800, పెన్షన్స్ పలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు.అలాగే 5వ విడత జన్మభూమిలో సమావేశంకు ముందు చంద్రన్న చేపట్టిన ప్రతిజ్ఞను చదివి వినిపించారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే= చంద్రబాబు వరం అని ఇది గుర్తి చేసుకొని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును మరొసారి సియం చేయాలన్ని తెలిపారు.జెడ్పిసిఓ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సేవలను గుర్తుపెట్టుకోవాలన్ని ఇందులో భాగంగా జెడ్పిసిఓ గ్రామాలో ఒక్కర అంతకు ముందు రెవెన్యూ తరపున ప్రహజలకు ఏ ఇబ్బంది రాకూండా చూస్తామని, మా అధికారులు ఎల్లవేళ్ళల ముందు ఉండి ప్రజా సమస్యలను తీర్చడమే మా ధ్యేయముగా భావించామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సదాశివన్,అజయ్కుమార్ రెడ్డి, వెలుగు సిసిలు, ఆరోగ్య మిత్రలు, ఈఓఆర్డి, థామస్, మండల ఉపాధ్యాయులు జనార్ధన్ గౌడు, సింగల్ విండో డైరక్టర్ చిన్న, పలువురు సర్పంచులు శారద, సుబ్రమణ్యం పలువురు అధికారులు పాల్గొన్నారు.

పలమనేరు 2వ వార్డులో సమస్యలను పరిష్కరించాలి



పలమనేరు, జనవరి 2,(మనం న్యూస్): పలమనేరు పురపాలక సంఘం 2వ వార్డుల్లో అత్యధికంగా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని వెయస్సార్ సీపీ పిఆర్ఓ శశిధర్ నాయుడు కోరారు.ఈ రోజు ఆయన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన అధికారులతో ఆయన మాట్లాడుతూ...పలమనేరు పురపాలక సంఘ పరిధిలో 24 వార్డులు ఉన్నగా విస్తర్ణంలోను, జనాభాలోను అతిపెద్ద వార్డు 2వ వార్డు అని ఈ వార్డు పరిధిలో గంటావూరు, బిసి కాలనీ, వినాయక్ నగర్, ఇందిరమ్మ కాలనీ, అగరబత్తి కాలనీ, ఉన్నాయని 2005 సంవత్సరం నుండి 3వ విడతలుగా 3000 ల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని నిరుపేదలు ఇక్కడ నివసిస్తున్నారని ఈ వార్డులో ప్రధాన సమస్యలు చాలా వున్నాయని వాటిని తీర్చలసిన బాధ్యత మున్సిపాలిటి వారిది అని ఆయన అన్నారు.ప్రతి ఇంటికి ఇంటి నెంబరు కేటాయించాలని, ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణం చేయాలన్ని, నూతన ఓటర్ కార్డు, ఆధార్ కార్డు నమోదు చేయాలన్ని ఇక్కడ నివసించే ప్రజలకు ఇతర పోలింగ్ బూత్లలో ఓటు వేయడం సమస్యగా ఉండడంతో ఈ వార్డు పరిధిలోని పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు ఛేయాలన్ని ఈ ప్రతిపదికకు అనువుగా 66 స్వయం సహాయక గ్రూపులకు, డిపాజిట్కు అనువుగా ఏటియం ఏర్పాటు చేయాలని, ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేయాలన్ని గంటావూరులోని స్మశాన వాటిక అక్రమణాలను తొలగించాలని, కమ్యూనిటి భవనాన్ని మరమ్మతులు చేసి తగిన సౌకర్యం కల్పించి నిరుపేదల శుభ కార్యలను అనువుగా మార్చాలని, వెయస్సార్ జలశయా నీటిని 2వ వార్డుకు అందించాలన్ని ఆయన కోరారు.దీనిపై నోడల్ అధికారులు స్పందిస్తు ప్రజలు ఇచ్చిన అర్జీలు తీసుకున్నామని జన్మభూమి తరువాత ఒక్కొక్కటిగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే దిశ ప్రయాత్నిస్తామని అర్హులై వారిని నిరుపేదలను గుర్తించి ఇండ్లు,రేషన్ కార్డులు మంజూరు చేస్తామని దీనిని ప్రభుత్వ దఅష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

చిత్తూరు

జన్మభూమిలో అర్జీలే అర్జీలు



జన్మభూమిలో సిపియం నాయకులు సమర్పిస్తున్న వినతిపత్రం

పలమనేరు, జనవరి 2,(మనం న్యూస్): 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో పలమనేరు మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న జన్మభుమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం 1వ వార్డు, 2 వ వార్డులలో సభ నిర్వహించారు.ఈ సభలో ప్రజలు ఇల్లు పట్టాలు లేవని, రేషన్కార్డులు,వృద్యాప ఫించనులు, కుప్పలతెప్పలుగా అర్జీలు అందజేశారు.కొందరు కరెంటు లేదని, కాలువలు సరిగ్గా లేవన్ని ఫిర్యాదు చేశారు.ఈ సందర్బంగా కమ్యూనిస్టు నాయకులు ఓబుల్ రాజు ఆధ్వర్యంలో జన్మభూమిలో సమస్యలను విన్నవించారు.షూ ఫ్యాక్టరీ వెనుక బాగంలో ఉన్న ఇందిరమ్మ కాలనీకి రాకపోకలు ఏర్పాటు చేసి హద్దులు నిర్ణయించాలన్ని ఇందిరమ్మ కాలనీలో సిమెంటు రోడను ఏర్పాటుచేయాలన్ని, వీధీదీపాలను ఏర్పాటు ఛేయాలన్ని వారు కొరారు.గంటావూరు కాలనీకి ప్రత్యేకంగా స్మశానాన్ని కేటా యించాలన్ని, కాలనీలోకి ఇటీవల అడవి జంతువులు ఏనుగులు, పందులు సంచారాన్ని నివారించుటకు అవసరమైన చర్యలు తీసుకొవాలన్ని అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఉచితంగా నిర్మించి ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం స్వచ్చత సర్వేక్షన్ పేరుతో నిర్మిస్తున్న మరుగుదొడ్డను పేదలందరికి మంజూరు చేసి నిధులను వెంటనే మంజూరు చేయాలన్ని ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటి భవనాన్ని నిర్మించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకొవాలని వారు కోరారు.ఆయన వెంట కాలనీ వాసులు గోవిందు, గౌరి శంకర్, స్టాన్లీ ఈ సందర్బంగా మున్సిపాలిటి రెవెన్యూ అధికారి రసూల్ ఖాన్ మాట్లాడుతూ...సమస్యలను ప్రభుత్వం దఅష్టికి తీసుకువెళ్ళుతమని, ఇచ్చిన అర్జీలపై పరిష్కారం చేస్తామని తెలిపారు.

దళితులకు న్యాయం చేయండి సార్

బంగారుపాళ్యం, జనవరి 2,(మనం న్యూస్): మండలంలోని వంకరపల్లి పంచాయితి పరిధిలో దళితులు గత 15 రోజులుగా తిరిగి తహశీల్దార్ మురళీ ఆధ్వర్యంలో వారి సిబ్బంది మాకు స్మశానానికి దారి కల్పించి మరుసటిరోజు ఆ గ్రామంలో ఓసి కులస్థులు జయ చంద్ర రెడ్డి, రామక్రిష్ణయ్య, దొరస్వామి వారి అల్లుడులు, కూతురులు దళితులను హీనంగా మాట్లాడి కుసాలను తొలిగించారని దళితులు ఓ వినతిపత్రాన్ని స్థానిక యస్ఐ నెట్టి కంఠయ్య జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఉన్న అక్కడికి వచ్చి ఓ వినతిపత్రాం అందజేశారు.యస్ఐ నేను విచారించి మీకు న్యాయం చేస్తా అని హామి ఇవ్వడంతో దళితులు వెనుతిరిగారు.

జన్మభూమి మాఊరు కార్యక్రమం



పెద్ద పంజాణి, జనవరి 2,(మనం న్యూస్) : మండలంలో శంకర్రాయల పేట, శివాడి, నిడిగుంట, ముదరంపల్లి, జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామంలో పారిశుద్ధ్యం, ఆకాల రోగాలతో బాధపడుతున్న వారికి చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిశంకర్, నాగరాజు, శమంత కమణి, విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు

జగన్‌ను కలిసిన మండల బిసి నాయకులు సురేంద్ర

- తగ్గువారిపల్లి పంచాయితీకి సమస్యలు ఆయన దృష్టికి
- పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం




బంగారుపాళ్యం, జనవరి 2,(మనం న్యూస్)ః రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వెయస్ రాజశేఖర్ తనయుడు వెయస్ జగన్ మదనపల్లిలో ప్రజా సంకల్ప యాత్రలో మండల బిసి నాయకుడు తగ్గువారిపల్లె సురేంద్ర యంబి కుమార్ రాజా, మాజీ సర్పంచ్ క్రిష్ణ మూర్తి, పరదేశి పలువురు బిసి నాయకులు జగన్ అన్న ను కలసి పాదయాత్రను దాదాపు ఒక కిలోమీటరు దూరం పాద యాత్ర చేపట్టారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...రానున్న సర్పంచ్, యంపిటిసి ఎన్నికలో విజయం సాధిస్తామని ఆయనకు తెలి పారు.అనంతరం తగ్గువారిపల్లెలో పార్టీ కార్యకర్తలందరూ కలసి పార్టీ కోసమే పనిచేస్తామని తెలిపారు.అనంతరం ప్రతిపక్ష నాయకుడికి శాల్వాకప్పారు.పూతలపట్టుకు జగన్ అన్న రానున్న సందర్బంగా పార్టీ కార్యకర్తలు భారీగా తరలివెళ్లామని కూడా అన్నారు.ఈ పాదయాత్ర కోసం ప్రతి కార్యకర్త దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అభిమా నులు భారీఎత్తున తరలి వెళ్తామన్నారు.

చంద్రన్న కానుకల సరుకుల పంపిణీ

పెద్దపంజాణి ,జనవరి 2,(మనం న్యూస్)ః మండలంలని కోగిలేరు గ్రామ పంచాయితీ పరిధిలో సర్పంచ్ శివయ్య ఆధ్వర్యంలో ప్రజలకు చంద్రన్న కానుకలను సరుకులు పంపిణి నిర్వహించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహిస్తున్న ప్రజా సేవల గురించి, సంక్షేమ పథకాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటి సభ్యులు నాయకులు, నగేష్, మురహరి, ముని, రత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు



పెద్దపంజాణి, జనవరి 2,(మనం న్యూస్) ః మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో మండల ప్రజాపరిషత్ పాఠశాలలో హేడ్ మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ బహుమతులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.23 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభించారు

గాదంకి, జనవరి 02 , మనం న్యూస్ః గాదంకి వినోద్ కుమార్ రైతు పొలంలో పంట సంజీవని కి శంఖుస్థాపన చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్. అమరనాధ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ గీర్వాణి,తుడ చైర్మన్ నరసింహ యాదవ్జిల్లా కలెక్టర్ పిఎస్ ప్రద్యుమ్న గోపూజ చేసి పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు.

ఇది నారా వారి అభివృద్ధి నామ సంవత్సరం

తిరుపతి, జనవరి 02, మనం న్యూస్ బ్యూరోః చిత్తూరు జిల్లా పాకాల మండలం గాదంకి జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారం భించి గ్రామ సభలో మంత్రి ఎన్. అమరనాథ్ రెడ్డి ప్రసంగిం చారు.ఆరో గ్యశాఖ ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని మంత్రి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులను గ్రామానికి, ప్రజల చెంతకు పంపి ప్రజల సమస్యలను పరిష్కరించెందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రజలు జన్మభూమి కార్య క్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమస్యలను ధైర్యంగా అధికారులకు వివరించి పరిష్కరించుకోవాలని కోరారు.

రాష్ట్రంలో 16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా వేల కోట్ల ఖర్చుతో ముఖ్యమంత్రి సంక్షేమ అభివ ద్ధి కార్య క్రమాలను ప్రతి గ్రామంలో చేపట్టారు. గత మూడున్నర సంవత్సరాల్లో ఒక్క గాదంకి గ్రామంలోనే 6కోట్ల రూపాయలతో సంక్షేమాభివ ద్ధి పనులను చేసాము. గ్రామంలో 23 లక్షలతో సిసి రోడ్డును ఈ రోజును ప్రారంభించాం అన్నారు. అన్ని వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా ఈ నెల 11న మండల కేంద్రాల్లో మెగా ఎళీళీణమేళ నిర్వహించి పెద్ద ఎత్తున 23వేల మందికి ప్రభుత్వ సబ్సిడీ రుణాలను పంపిణీ చేస్తామని చెప్పారు.

24 వేల కోట్లతో రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ ద్వారా రు ణ ఉపశమనం చేశామన్నారు. త్వరలో బీసీలకు చంద్రన్న పెళ్లి కానుక , నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని అందించడానికి చర్యలు తీసు కుంటామని వెల్లడించారు. 46 లక్షల పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల బియ్యం, అడిగిన ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులను, దీపం కనె క్షన్ లను అందిస్తున్నామన్నారు. గతంలో కరెంటు సరిగా ఉండేది కాదు. ఇపు డు ముఖ్యమంత్రి 4000ల కోట్లు ఖర్చు పెట్టి రైతులకు 7 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నారు. జిల్లాలో 600 ల కోట్లు ఖర్చు తో నీరు చెట్టు పనులు జరుగుతున్నాయన్నారు.

ఆత్మగౌరవం పేరుతో ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మాణం చేసుకుని ఈ మార్చ్ నెల లోపు జిల్లాను సంపూర్ణ ఒడిఎఫ్ గా తీర్చిదిద్దాలని మంత్రి కోరారు. అంతకు ముందే గాదంకి ఒడిఎఫ్ గ్రామంగా ఈ రోజు ప్రకటించడంతో గ్రామస్తులను, సర్పంచ్ శాంతిని మంత్రి అభినందించారు.

గాదంకి జన్మభూమి గ్రామ సభలో కలెక్టర్

గాదంకి, జనవరి 02, మనంన్యూస్ః ఈ సారి జన్మభూమిలో వినూత్నంగా 1365 గ్రామ పంచాయితీలలో ప్రతి రోజు 10 రోజుల పాటు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభలు, ఒక్కో అంశం పై చర్చ...జన్మభూమి కి ముందు, జన్మభూమి తర్వాత అనే విధంగా ఇంపాక్ట్ వచ్చేలా అధికారులు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గ్రామ సభలను నిర్వహించాలన్నారు.ప్రతి గ్రామం టెన్ స్టార్ గ్రామంగా ఎదగాలి. ప్రతి అంగన్వాడీ కేంద్రం 9 స్టార్ సాధించాలన్నారు.మన ఊరి పండుగలా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిం చాలి. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.ఈ జన్మభూమి కార్య క్రమంలో జిల్లా వ్యాప్తంగా 13వేలు రేషన్ కార్డులు, 37 వేలు పెన్షన్లు, 23 వేల మందికి సంక్షేమ కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాల పంపిణీ చేస్తున్నాము. 30 వేల పంట సంజీవని కుంటలు తవ్వుకోవాలన్నారు. ప్రతి గ్రామాన్ని ఒడిఎఫ్ స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలి. ప్రతివారు తమ స్వంత గ్రామం కోసం కొంత సేవ చేయాలి.జడ్పి చైర్మన్ గీర్వాణి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలవద్దకే ప్రభుత్వ యంత్రాంగం వచ్చి పండుగలా జన్మభూమి కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నాము. ప్రజలు పాల్గొని సమస్యలను పరిష్కరించుకోండి అని కోరారు. అందరికీ ఆరోగ్యం, ఆనందం, ఆదాయం (ప్రతి కుటుంబానికి నెలకు 10 వేల ఆదాయం) కల్పనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం కృషి చేస్తోంది. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కలెక్టర్ కృషిఅభినందనీయం అన్నారు.

కార్యక్రమం అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను, చంద్రన్న బీమా లబ్దిని, రైతు రుణ ఉపశమన పత్రాలను, కొత్త రేషన్ కార్డులను, పెన్షన్లను మంత్రి అమరనాథ్ రెడ్డి పంపిణీ చేసి , గ్రామానికి సేవ చేసిన పెద్దలను, అంగన్వాడీ కేంద్రాలకు 7 ఎల్ ఈ డి టివిలను డొనేట్ చేసిన మునీశ్వర రెడ్డి ని మంత్రి సన్మానం చేశారు. తిరుపతి డివిజన్ జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ రాష్ట్ర బిసి కార్పొరేషన్ ఎండి హర్షవర్ధన్, జెసి గిరిషా, జెసి2 చంద్రమౌళి, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ శాంతి తదితరులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..

ఉన్న ఉద్యోగాలనే పెరికేశారు:

బాబు వస్తే జాబు వస్తాదని టిడిపి అధికారంలోకి రాకముందు పేర్కొన్నారని కొత్తగా ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలే ఊడగొడుతున్నారని ఒకటవ వార్డుకు చెందిన కూలి సన్ని జన్మభూమిలో అధికారులు, నాయకులను నిలదీశారు. మున్సిపాల్టీలో కాంట్రాక్ట్ పద్దతిన పనిచేసే వారిని సైతం ఉద్యోగా ల నుంచి తొలగించి అన్యాయం చేశారన్నారు.

ఫించన్లో తేడా ఎందుకుః

చెవుడు ఉన్నవారికి వంద శాతం పర్సంటేజీ వేసి రూ.1500 ఫించన్ ఇస్తున్నారని, మూగ వారికి సైతం వంద శాతం పర్సంటేజీ వేసి రూ.1500 ఫించన్ ఇస్తున్నారని వారు ఫించన్ తీసుకుని కూలీ పనులు సైతం చేసుకోగలుతున్నారని, అయితే కాలు లేకపోవడంతో ఇంటికే పరిమితమైన తనకు రూ.1000 ఫించన్ ఇవ్వడం దారుణమంటూ రెండో వార్డుకు చెందిన ఓ వ ద్దుడు జన్మభూమి అధికారులను నిలదీశాడు. అదేవిధంగా మొదటి రోజు జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో పలు సమస్యలపై ప్రజలు వినతిప్రతాలు అందజేశారు.



గత అర్జీలు పరిష్కరించి జన్మభూమి జరపండి



శ్రీకాళహస్తి ,జనవరి 2, మనం న్యూస్ః గత నాలుగు పర్యాయాలు నిర్వహించిన జన్మభూమి సభల్లో ఇచ్చిన అర్జీలకే మోక్షం లేదు అర్జీలన్నీ కేవలం చెత్త బుట్టలకే పరిమితమయ్యాయి. తాజాగా మళ్లీ జన్మభూమి సభల్లో ఏమి వరగబెడతారంటూ వైకాపా నేత మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, 4వ వార్డు కౌన్సిలర్ మిద్దెల హరి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాల్టీలో మంగళవారం నుంచి జన్మభూమి కార్యక్రమం ప్రారంభించారు. మొదటిరోజైనా మంగళవారం ఒకటి నుంచి నాలుగు వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందరేంగా నాల్గవవార్డులో జరిగిన జన్మభూమి సభలో మిద్దెల హరి మాట్లాడుతూ మున్సిపాల్టీలో గత నాలుగు జన్మభూమిల్లో ఏమి ఒరగబెట్టారని ప్రశ్నించారు. డ్వాక్రా రుణాల మాఫీ చేయలేదని, ప్రతి ఇంటికి ఎన్‌టిఆర్ సుజల స్రవంతి ద్వారా రూ.2 లకే మంచినీళ్లు ఇస్తామని చెప్పి పట్టించుకోలేదన్నారు. సమస్యలు ఎక్కడకక్కడే ఉన్నా మళ్లీ జన్మభూమి సభలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు.

జననేతను ముఖ్యమంత్రిగా చూడడమే మా లక్ష్యం

- వైసిపి రాష్ట్ర మహిళా ప్రధానకార్యదర్శి జి.షమీం అస్లాం



మదనపల్లె ,జనవరి2 ,(మనం న్యూస్) : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా చూడడమే తమ ముందున్న లక్ష్యమని ఆపార్టీ రాష్ట్రమహిళాప్రధాన కార్యదర్శి జి,షమీం అస్లాం స్పష్టం చేసారు.మంగళవారం సిటియం నుండి సాగిన ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలసి షమీం పాదయాత్ర కొనసాగించారు. మదనపల్లె నియోజకవర్గం నుంచి పీలేరు నియోజక వర్గం లోకి ప్రవేశించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రను దిగ్విజయం చేయాలంటూ ఆ పార్టీ అమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్ కేవలం వైఎస్ఆర్ వారసుడు మాత్రమే కాదని ... వైఎస్ఆర్ ఆశయాలు ఆకాంక్షల ప్రతిరూపం అని జి. షమీం అస్లాం నేదిక్కడ అన్నారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి దిశానిర్దేశం లో షమీం అస్లాం,తమ పార్టీ అనుచర గణం తో కలసి గత పక్షం రోజులుగా తమ స్వంత ప్రాంతమైన మదనపల్లె నియోజక వర్గంలో లో విస్తృతంగా పర్యటించారు.ఈ పక్షం రోజులు ఆమె పల్లె పల్లె కదం తొక్కారు. ప్రజాసంకల్పయాత్రను విజయవంతం చేయాలని ముమ్మర ప్రచారం చేశారు. మైనారిటీలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. మసీదు కమిటీ నాయకులు సభ్యులతో కలిసి జగన్ సంకల్ప యాత్ర లక్ష్యాలను వివరించారు. జగన్ కేవలం వైఎస్ఆర్ వారసుడు కాదని ... వైఎస్ఆర్ ఆశయాలు లక్ష్యాలు .. సిద్ధాంతాల ప్రతిబింబమని జనాలకు వివరించారు. చంద్ర బాబు లా ఆడిమాట తప్పడం వైఎస్ఆర్ కుటుంబం రక్తం లోనే లేదన్నారు ... రాజన్న రాజ్యం నాడు రామరాజ్యం అంటూ జనాలు ముక్త కంఠం తో కొనియాడారని షమీం అస్లాం గుర్తు చేశారు. అదునులో వర్షాలు .. ముక్కారు పంటలు చాలకాలం తర్వాత వైఎస్ఆర్ హయాంలోనే చూశామని చెప్పారు .నాటి రాజన్న రాజ్యాన్ని చూసి కరవు రక్కసి హడలిపోయిందని ...యమ ధర్మరాజు జనాల ప్రాణాలు తీసుకొనేకే బిక్కచచ్చిపోయాడన్నారు. ఎన్నికల్లో చెప్పింది .. చెప్పనిదీ .. అన్ని హామీలు నిజం చేసిన జనహృదయనేత రాజ శేఖర్ రెడ్డే అని గుర్తు చేశారు. వ్యవసాయం దండగ అనుకునే కరవు రోజులు ఇతర పాలకుల హయాం లో చూశామని గుర్తు చేస్తూ ... వ్యవసాయం దండగ కాదు .. పండగ అని రుజువు చేసిన మహానాయకుడు రాజశేఖర్ రెడ్డి అని షమీం అస్లాం అన్నారు. మళ్లీ రాజన్న రామరాజ్యం జగన్ హయాం లో చూడ బోతామని షమీం అస్లాం పేర్కొన్నారు. ప్రజాసంకల్ప యాత్ర రాజన్న రాజ్యం కు నాంది అని షమీం అస్లాం అన్నారు.

విధులకు సరిగా రారు... డ్యూటీ గురించి పట్టించుకోరు



శ్రీకాళహస్తి , జనవరి 2 ,మనం న్యూస్: ఆయన ఓ పోస్ట్‌మాస్టర్. సాధారణంగా అయితే పోస్టాఫీసు కార్యాలయాలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు తిరిగి మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 వరకు కార్యాలయాలు పనిచేయాల్సి ఉంది. పనివేళలో వెళితే ఏ పోస్టాఫీసు అయినా కార్యాలయం ఓపెన్ చేసి సిబ్బంది దర్శనమిస్తుంటారు. అయితే తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో ఉన్న పోస్టాఫీసుకు ఎవరు ఎప్పుడు వెళ్లినా కార్యాలయం తలుపులే తెరవని పరిస్థితి. రోజులో చేయాల్సింది కేవలం మూడు గంటల డ్యూటీ మాత్రమే ఆ డ్యూటీకి సైతం సక్రమంగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అక్కడి ప్రజలు. ఈ విషయమై పోస్టల్‌శాఖ ఉన్నతాధికారులు సైతం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

విధులకు హాజరుకాని ఆ పోస్ట్‌మాస్టర్:

తొట్టంబేడు మండలంలోని పూడి గ్రామంలో ఉన్న పోస్టాఫీస్ తీరు గత పదేళ్లుగా అధ్వాన్నంగా ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పేరుకు మాత్రం ఇక్కడ పోస్ట్‌మాస్టర్ ఉన్నప్పటికి ఆయన తిరుపతిలో కాపురం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో వీలున్నప్పుడు వచ్చి పోస్టాఫీసు చూసి వెళ్లడం తప్ప డ్యూటీలు సక్రమంగా చేయరనే విమర్శలున్నాయి. స్థానికంగా పోస్ట్‌మార్టర్ లేకపోవడం వలన ఈ పోస్టాఫీసు పరిధిలో ప్రజలకు వచ్చే లావాదేవీలు ప్రజలకు సరిగా అందడంలేదని చెబుతన్నారు. బ్యాంకుల నుంచి వచ్చే నోటీసులు, విద్యార్థులకు వచ్చే కాల్‌లెటర్స్, నిరుద్యోగులకు పోస్టాఫీసు ద్వారా వచ్చే ఉద్యోగ అవకాశాలు సకాలంలో చేరక ఇప్పటికే పలువురు తీవ్రంగా నష్టపోయినట్లు చెబుతున్నారు. అయితే గ్రామంలో పోస్టుమాస్టర్ అందుబాటులో లేకపోవడంతో పోస్టుమేన్ అన్ని పనులు చూసుకోవాల్సి వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ తంతు వ్యవహారం గత పదేళ్లుగా జరుగుతున్నా సంబంధిత పోస్టల్ అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించిపూడి పోస్టాఫీసు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

చిత్తూరు

ఆరోగ్య పథకాలను సద్వినియోగంతో, [illegible]

శ్రీకాళహస్తి, [illegible] మనం న్యూస్: ఆరోగ్య [illegible] తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండయ్య, ఆరోగ్య వెద్యాధికారి జ్యోతిశ్వర్, పరీక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత బస్సులతో [illegible]

ఆలయ [illegible] బోస్

శ్రీకాళహస్తి, [illegible] నమ్ముకుని జీవిస్తున్న తమ కుటుంబాలు పస్తులతో అలమటించాల్సి [illegible] చేయాలని కోరారు. ఈ మెరకు ఇఓ భ్రమరాంబకు వినతిపత్రం అందజేశారు.

ఈనెల 21వ తేదిన వైయస్ఆర్ [illegible]

రామకుప్పం, జనవరి 2,మనంన్యూస్: రామకుప్పంలో శ్రీవళ్ళీ [illegible] విశ్రాంతి భవనము నందు 4వ తేది [illegible] దొరస్వామి, యూత్ అధ్యకులు జగదీష్ [illegible] జిల్లా [illegible] కమిటి [illegible] జన్మభూమి కార్య [illegible]

ఎమ్మెల్యే సునీల్ కుమార్

జన్మభూమితో ప్రతి సమస్య పరిష్కారం

[illegible]

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

క్యాలెండర్ ఆవిష్కరించిన డీఎస్పీ మాసుంబాషా

కడపసిటీ,జనవరి 2 మనం న్యూస్ :జనవికాస్‌సేవా సమితి రూపొందించిన నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను డీఎస్పీ మాసుంబాషా విడుదల చేశారు. డీ ఎస్పీ కార్యాలయంలోజరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జనవికాస్‌సేవా సమితి ముద్రించిన క్యాలెండర్‌లో ట్రాఫిక్‌పై అవగాహన, ర్యాగింగ్‌పై అవగాహన, శిక్షలు, ఎలీహెచ్‌ఎంఎస్, దొంగతనాలకు సంబంధించిన యాప్‌పై అవగాహన సేవ్ గర్ల్ చైల్డ్‌తో పాటు ఉన్నతాధికారుల నెంబర్లను క్యాలెండర్‌లో ముద్రించడం చాలా ఆనందదాయకమన్నారు. క్యాలెండర్లలో ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను రూపొందించడం వల్ల ప్రజల్లో అవగాహన పెరుగుతుం దన్నారు. అలాగే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ఎమర్జెన్సీ ఎవరిని సంప్రదించాలనే విషయాన్ని క్యాలెండర్ లోరూపొందించడం ఉపయోగకరమని క్యాలెండర్ రూపొం దించిన జనవికా స్‌సేవా సమితి అధ్యక్షుడు తాహిర్ అబినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ అకాడమీ చైర్మన్ అలీబాషా, మస్తాన్‌బాషా, సమితి ప్రతినిధులు వాజిద్, సికిందర్, అలి, సద్దాం హుసేన్, కవిమిత్ర గౌస్‌ఖాన్, రాజశేఖర్, షరీఫ్ పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రభుత్వ పథకాల సందేశాలు

జాయింట్‌కలెక్టర్2 శివారెడ్డి



కడప కల్చరల్, జనవరి 2 మనం న్యూస్ :ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమపథకాలు అందరికీ తెలిసేలా ప్రతిరోజు ఒక ప్రత్యేక అంశాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పథకాల సందేశాలను తెలియజేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని జేసీ2 శివారెడ్డి అన్నారు. మంగళవారం నేక్‌నామ్ కళా క్షేత్రంలోజన్మభూమిలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారీగా ఒక్కో అంశంతో నేటి నుంచి 11వ తేదీ వరకు పదిరోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు సంపూర్ణంగా అవ గాహన కల్పించి ప్రభుత్వ పథకాలు వినియోగించి సమస్యలు పరిష్కరించుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టారన్నారు. కళాకారులచే జానపద నృత్యాలు, గీతాలు, కవి సమ్మేళనం తదితర కళారూపాల ద్వారా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలతో చైతన్యపరచడం జరుగుతుందన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకొని విజయవంతం చేయాలన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి మాతెలుగుతల్లి ప్రార్థన గీతం ఆలపించి సీఎం సందేశం చదివి వినిపించారు. జన్మభూమి ప్రతిజ్ఞను జేసీ2 చేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి తిలకించారు. కొండపల్లి ఉమాకాంత్ వివిధ పాఠశాలల విద్యార్థులు ఆహుతులను అలరించేలా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సీఈవో మమత, సమాచార శాఖ ఏడీ అబ్దుల్ రఫీక్, విద్యాశాఖ ఏడీ జిలానీబాషా, డీఈఈవో చంద్రమౌళి, డీఎస్‌డీవో ఉమాశంకర్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

కడప కల్చరల్, జనవరి 2 మనం న్యూస్ :కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ది కడప జువెల్లరి అసోసియేషన్‌సభ్యులు ఆకాంక్షించారు. నగరంలోని వైవీస్ట్రీట్‌లో 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జ్యువెల్లరి అసోసియేషన్‌సభ్యులు ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సలావుద్దీన్, అధ్యక్షుడు ఆకుల రాజమోహన్, కార్యదర్శి చాన్‌బాష, ఉపాధ్యక్షుడు యాదవాచారి, సికిందర్‌ఖాన్, సంయుక్త కార్యదర్శి గోవిందు నాగరాజు, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మిక చింతన అవసరం



కడప ఎడ్యుకేషన్, జనవరి 2 మనం న్యూస్ : విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మిక చింతన అవసరమని వసీలా సంస్థ డైరెక్టర్, కవి షకీల్ అహ్మద్ అన్నారు. బిస్మిల్లా నగర్‌లో ఫారాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసీలా ఉర్దూ సంస్థ ఆధ్వర్యంలోనాతియా కవితల పోటీ, బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో షకీల్ అహ్మద్ మాట్లాడుతూ ఇస్లామిక్ విద్యతో పాటు ఇంగ్లీష్ మీడియం, కంప్యూటర్ విద్యకు పాఠశాలలో ప్రాధాన్యత ఇవ్వడం ఎంతైనా గర్వించదగ్గ విషయమన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు జిలానీబాష మాట్లాడుతూ మైనార్టీలలో విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని ముస్లింల విద్యార్థులు కష్టపడి ఉత్తమ స్థానం పొందాలని ఆకాంక్షించారు. సభకు అధ్యక్షత వహించిన ఉలేమా అయిమ్మా కమిటీ అధ్యక్షుడు మౌలానా ముఫ్తి గౌస్ అహ్మద్ హుసేనీ నిజామీ మాట్లాడుతూ ప్రవక్త బోధనలు అందరికీ ఆదర్శమన్నారు. ప్రవక్తపై నాత్‌లు, కవితలు వక్తృత్వ పోటీలు వసీలా సంస్థ నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్‌షా బదురుద్దీన్ బుఖారి, షేక్ కరీముల్లా, సయ్యద్ సుహేల్ తదితరులు ప్రసంగించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

అన్నమాచార్యలో గెస్ట్‌లెక్చర్



మాట్లాడుతున్న షేక్ రఫీ అహ్మద్



గెస్ట్‌లెక్చర్‌కు హాజరైన అధ్యాపకులు , విద్యార్థులు

రాజంపేట, జనవరి 2 (మనం న్యూస్) : బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఈసిఈ విభాగంలో ఆధ్వర్యంలో గెస్ట్‌లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ షేక్ రఫీ అహ్మద్, ఐఐటి గోహతివారు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిటెక్ తృతీయ, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వి.ఎల్.ఎస్.ఐ సిగ్నల్ ప్రాసెసింగ్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.ఎల్ .ఎస్ .ఐ సిగ్నల్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలో చాలా ఉపయోగపడుతుందన్నారు. బిటెక్ పూర్తి అయిన వెంటనే ఉద్యోగాలు పొందడానికి ఈ అంశం చాలా ఉపయోగపడుతుందన్నారు . స్కిల్ ఉన్నవారు ఏ రంగంలోనైనా రాణించగలరన్నారు.ఈ కార్యక్రమంలో ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ నాగరాజు , ప్రొఫెసనల్ బాడీస్ ఇన్‌చార్జ్ డాక్టర్ బి. అబ్దుల్ రహీమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదండరాముడు కొలువైన ఒంటిమిట్ట



ఒంటిమిట్ట కోదండరామాలయం

ఒంటిమిట్ట, జనవరి 2 (మనం న్యూస్) : ఒంటిమిట్ట కోదండరామాలయం 11వ శతాబ్దంలో మట్టిరాజులు, చోళ్ళరాజులు కోదండరామాలయాన్ని నిర్మించినట్లు శాసనాలు చెపుతున్నాయి. ఒకేరాతిపై సీతారామ, లక్ష్మణవిగ్రహాలు ఉండటంతో ఏకశిలానగరంగా ఒంటిమిట్టకు పేరువచ్చింది. 32స్తంబాల రంగమండపం, గుడికి అంతరాళం, మహాప్రాంగణం, రథం నిర్మించారు. రామునికి అత్యంత భక్తుడైన వావిలికొలను సుబ్బారావు తన యావదాస్థితోపాటు, టెంకాయచిప్పను చేతబూని బిక్షాటనచేసి వచ్చిన సొమ్మును రామాలయ అభివృద్ధికి అందజేయడం జరిగింది . అదేవిధంగా శ్రీమాన్ తాళ్ళపాక అన్నమార్యులు కోదండరామునిమీద సంకీర్తనలు వ్రాయడం జరిగింది . అదే విధంగా బమ్మెరపోతన బాగవతాన్ని అనువదించడం జరిగింది. వావిలికొలను సుబ్బారావు జన్మస్థలి జమ్మలమడుగు. వావిలికొలను సుబ్బారావు రామాయణాన్ని తెలుగులోకి అనువదించడం వలన ఆంధ్రావాల్మీఖీ బిరుదును పొందడం జరిగింది. భారతదేశంలో రాముని పాదాలచెంత ఉండే ఆంజనేయుడు రాముని దేవాలయం ఎదురుగా సంజీవరాయునిగా ఉండటం విశేషం.

బి.పి. రాచపల్లిలో జన్మభూమి మాఊరు

ఓబులవారిపల్లి, జనవరి 2 (మనం న్యూస్) : మండలపరిధిలోని బిపి రాచపల్లిలో మంగళవారం 5వ విడత జన్మభూమిమాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలస్థాయిలోని ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా జెడిపిహెచ్ పాఠశాలలోనివిద్యార్థులకు ముగ్గులుపోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథులు జడ్పిటిసి నాయుడూరు రమణయ్య , టిడిపి ఉపాధ్యక్షులు గునిపాటి చెన్నరాయుడు, ఎంఆర్ఓ నరసింహులు బహుమతులు అందజేశారు. తదుపరి రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేదప్రజల అభివృద్ధికి అందజేస్తున్న సంక్షేమ పథకాలను వీడియోద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. తదుపరి మరుగుదొడ్లను నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడదాం, పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు , ఆడపిల్లలను చదివిద్దా అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిపిరాచపల్లి సర్పంచ్ , పశువైద్యనిపుణులు సురేష్, గ్రామప్రజలు పాల్గొన్నారు.



మరుగుదొడ్లను నిర్మించాలని ర్యాలీ చేస్తున్న దృశ్యం

అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ

రాజంపేట, జనవరి 2 (మనం న్యూస్) :పట్టణంలోని బాలసదనంలో మంగళవారం వైఎస్ఆర్ సిపి బిసి సెల్ కన్వీనర్ పసుపులేటి సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనలో భాగంగా పేద విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు, విద్యాసామాగ్రి అందిస్తున్నామన్నారు. నేడు యువనేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ప్రజా సంకల్పయాత్ర చేపట్టారన్నారు. దారిపొడవునా జగన్‌మోహన్‌రెడ్డికి జన నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ప్రజలు, నిరుద్యోగులు, చిరుద్యోగులు తమ సమస్యలను జగన్‌మోహన్‌రెడ్డికి చెప్పి తాము అండగా ఉంటామంటూ బాసట చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు పిచ్చయ్య, దుర్గయ్య, రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కడప

అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు మంజూరు

చిట్వేలి, జనవరి 2 (మనం న్యూస్) : మండల పరిధిలోని దారిద్రరేఖకు దిగువనున్నా కుటుంబాలకు మంగళవారం నుంచి జరుగుతున్న జన్మభూమిమా ఊరు కార్యక్రమం నందు అర్హులైన కుటుంబ సభ్యుల ఫోటో, సభ్యుల ఆధార్ కాపీలు, ఎన్నికల గుర్తింపు కార్డు సంబందిత నోడల్ అధికారికి అందజేసినచో కొత్త రేషన్ కార్డులను ఇచ్చేందుకు వీలుంటుందని తహశీల్దార్ ప్రభాకర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు, చెంచ్చులు, సంచార జీవం చేయు షెడ్యూల్ తెగలకు సంబందించిన వారు, హిజ్రాలు తన పూర్తి వివరాలు తెలిపే నకళ్ళతో సంబందిత నోడల్ అధికారికి ఆయా గ్రామాలలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తులు ఇచ్చుకోవాలని వారికి త్వరితగతిన తెల్లకార్డు పంపిణి చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ఉండే పేదవారు గమనించాలని వారు కోరడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ఐ రాంమోహన్, విఆర్ఓలు పాల్గొన్నారు.

మురుగునీరు ప్రవహించకుండా చూడండి సారూ

ఓబులవారిపల్లె, జనవరి 2 (మనం న్యూస్) : మండలంలోని కొత్త మంగంపేట రోడ్డు నెంబర్ 1, 2 వద్ద సెలవేరులా మురుగునీరు కాలువ ప్రవహిస్తుంది. ఈ మురుగు నీరు ఇండ్లలో నుండి వస్తుంది. వీధి చివరి భాగంలో మురుగునీరు చేరేందుకు ఎటువంటి గుంత లేదు, అక్కడ నుండి మురుగునీరు పోయేందుకు పైపులైన్ కూడా లేదు, ఆ మురుగునీరు అంతా కడపచెన్నై హైవే రోడ్డుపైకి రావడం వల్ల వాహనదారులు, పాదచారులకు చాల ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు నుండి దోమలు వృద్ధి చెందుతాయని వీటి వల్ల జ్వరాలు వచ్చే అవకాశం ఉందని గ్రామాలలో ప్రజల వాపోతున్నారు. పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు నిద్రమత్తులో జోగుతున్నారని గ్రామం నుంచి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారిగుండా సర్పంచ్ వెళుతుంటాడు కాని సర్పంచ్ మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి డ్రైనేజీని ఏర్పాటు చేస్తారని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

జన్మభూమిమా ఊరు ప్రజలకు వరం లాంటిది

ఒంటిమిట్ట, జనవరి 2 (మనం న్యూస్) : ఒంటిమిట్ట మండలంలో గొల్లపల్లి, పెన్నపేరూరు గ్రామపంచాయతీలో జన్మభూమిమాఊరు 5వ విడత కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జన్మభూమి మారు ఊరు పేదప్రజలకు వరం లాంటిదని, ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ధ్యేయమని ఆర్డివో వీరబ్రహ్మం అన్నారు. జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని పేదప్రజలకు ఎన్టీఆర్ గృహాలు, వితంతు పింఛన్లు, వృద్దులు పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వం ప్రజలకు చేరువైందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పేదలకు రేషన్ కార్డులు, కుల మతాలకు అతీతంగా పండుగులకు చంద్రన్న కానుకలు ఇచ్చి ఆదుకొంటున్నారన్నారు. అలాగే రాష్ట్రాభివృద్ధికి సిఎం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నపేరూరు, గొల్లపల్లి సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మార్చి 23న జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

రైల్వేకోడూరు, జనవరి 2 (మనం న్యూస్) : మార్చి 23వ తేది నుంచి జరగనున్న సిపిఐ 26వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎన్‌జిఒ హోం నందు పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. కడప జిల్లా చరిత్రలో మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి రాష్ట్ర మహాసభలు జరగడం మనందరికీ గర్వకారణమని కడపలో జరిగే ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టుల అపారమైన త్యాగాలతో ఉజ్జ్వల పోరాట ఘటాలతో పునీతమైన కడప గడ్డలో పార్టీ రాష్ట్ర మహాసభలు జరగడాన్ని అందరం త్రికరణ సుద్ధిగా ఆహ్వానిద్దామని అన్నారు. కడప అంటే కక్షలు కార్పన్యాలేకాదు తేజోవంతమైన సాంస్కృతిక వైభవానికి కూడా ఇది పురిటిగడ్డ అని అలాంటి గడ్డపై జరిగే మహాసభలను జయప్రదం చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, సిపిఐ కార్యవర్గ సభ్యులు శ్రీ కృష్ణచైతన్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెన్నయ్య, సుధాకర్‌లు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్



మూడుచోట్ల 33 దుంగలను స్వాధీన పరుచుకున్నారు. కడప జిల్లాకు చెందిన స్మగ్లర్లు 6 మంది వుండగా, మిగతావారు జిల్లాకు చెందిన వారని సమాచారం. వీరంతా దుంగలను నరికి చెన్నైకు తరలిస్తుండగా పట్టుబడ్డారు. నరికిన దుంగలను కంటైనర్ల ద్వారా తరలిస్తారని, ఇతర దేశాలకు స్మగ్లర్లు తరలిస్తారని పోలీసులు వెల్లడించారు. స్మగ్లర్లు కోసం గాలింపులు ఇంకనూ వేగవంతం చేస్తున్నారు. పట్టుబడ్డ స్మగ్లర్లు ఆస్తులను సీజ్ చేస్తామని పోలీసు అధికారులు వెల్లడించారు. జిల్లా మొత్తంగా స్మగ్లర్లు కదలికలను ఇప్పటికే పోలీసులు నిఘా పెట్టారని, స్మగ్లర్లు జాబితాను తయారుచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. గత ఏడాది 34 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులను పట్టుకున్నామన్నారు. సుమారు 481 మంది స్మగ్లర్లను అరెస్ట్ చేశామన్నారు. ఇప్పటికే రూ.16 కోట్లకు పైగా విలువ చేసే ఎర్రచందనం దుంగలను పట్టుకున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.



రోజుకీ స్మగ్లర్ల ఆగడాలు పెచ్చుమీరిపోతున్నాయి. ఫారెస్ట్ సిబ్బంది అక్రమాలు యర్రచందనం స్మగ్లర్లతో లోపాయకారి అవగాహన వుందంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఎస్‌పి రామకృష్ణ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎర్రచందనం స్మగ్లర్లుపై నిఘా పెరిగింది. ఎర్రచందనం స్మగ్లర్లు కదలికలు వున్నప్రాంతాల్లో ఎస్‌పి ప్రత్యేకమైన పోలీసు బలగాలను నిఘా పెట్టి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. మంగళవారం అదుపులోకి తీసుకున్న స్మగ్లర్లు పోలీసు అధికారులపై రాళ్లు రువ్వినప్పటికీ చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. రాపూరు, ఉదయగిరి, కడప, నెల్లూరుకు చెందిన స్మగ్లర్లు పట్టుబడినవారిలో వున్నారు. ఒఎస్‌డి పి.విఠలేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా టాస్క్‌ఫో ర్స్ సిబ్బంది, రాపూరు ఎస్‌ఐ బగ్గు లక్ష్మణరావు, ఉదయగిరి ఎస్‌ఐ నక్కా ప్రభాకర్, సోమశిల ఎస్‌ఐ బలగాని జగన్‌మోహన్‌రావు ఈ దాడుల్లో పాల్గొన రావు ఈ దాడుల్లో పాల్గొన్నారు. రాపూరు, ఉదయ గిరి, సోమశిల పోలీస్ స్టేషన్‌లలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. రాపూరు పరిధిలో నలుగురు, ఉదయగిరి పరిధిలో 5 మంది, సోమశిల పరిధిలో ఐదుగురు, మొత్తం 14 మంది పట్టుబడ్డారు.

జన్మభూమి మాఊరు కార్యక్రమం



జెండా ఊపి ర్యాలీని ప్రారంబిస్తున్న ప్రభుత్వ విప్

రాజంపేట, జనవరి 2 (మనం న్యూస్) : రాజంపేట పట్టణంలో మంగళవారం ఈడిగపాళెం ఉర్దూ జూనియర్ కళాశాలలో 5వ విడత జన్మభూమిమాఊరు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వవిప్ మేడా వెంకటమల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సందర్భ ంగా ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జున రెడ్డి ఆర్డీవో ఆఫీసు నుంచి పాత స్టాండు వరకు జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈర్యాలీలో అత్యాచార నిరోదచట్టం, సమ సమాజనిర్మాణం, ప్రభుత్వం ప్రవేశపెటుడుతున్న పలుఅభివృది ్దపథకాలను వివరిస్తూ ర్యాలీగా వెళ్ళడం జరిగింది. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరు గుదొడ్లను మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, ఆడపిల్లలను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీరబ్రహ్మం, మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి, టిడిపి మహిళా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆర్డీవో వీరబ్రహ్మం, మున్సిపల్ కమీష నర్ రమణారెడ్డి , పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



కదులుదాం రండి ...

మనం న్మభూమికీ





సంక్రాంతి సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దొరబాబు .. దేశం నేతలు

మదనపల్లె , డిసెంబరు 2 (మనం) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 5 వ విడత జన్మభూమి కార్యక్రమం మదనపల్లె నియోజకవర్గం లో అట్టహాసంగా ప్రారంభమైంది. మంగళవారం స్థానిక రింగురోడ్డులోని చౌడేశ్వరీ కళ్యాణమండపం ముందర ఏర్పాటు చేసిన జన్మభూమి సభకు లబ్దిదారులు అర్జీదారులు అధికారులు ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున హాజరయ్యారు. చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ దొరబాబు ముఖ్యఅతిథి గా హాజరైన జన్మభూమి కార్యక్రమానికి మునిసిపల్ కమీషనర్ భవానీ ప్రసాద్ అధ్యక్షత వహించారు. జన్మభూమి ప్రారంభ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ సభికుల చేత ప్రతిజ్ఞాపత్రం తో ప్రమాణం చేయించారు. మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి విచ్చేసిన ప్రజాప్రతినిధులను అధికారులను సమన్వయ పరిచారు. అనంతరం వివిధ శాఖల పనితీరు సంక్షేమం గురించి సదరు శాఖాధికారులు తమతో పాటు సిద్దం చేసుకున్న వివరాలతో ప్రజల ముందు చదివి వినిపించారు. అంగన్‌వాడీ వైద్య శాఖ విద్యా శాఖ రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేకంగా తమతమ పరిధిలో జరిగిన అభివృద్దిని వివరించారు. జిల్లా కలెక్టరు ప్రద్యుమ్న ఆదేశాల మేరకు జన్మభూమి కార్యక్రమం వద్ద ప్రత్యేక వైద్య శిబిరం తో పాటు ప్రత్యేక అర్జీ స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పక్కాగా అర్హులను గుర్తిస్తే అక్కడికక్కడే పింఛను మంజూరు చేయాలని ఆదేశాలు అందినట్టు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 2 తారీఖు నుంచి 11 వ తారీఖు వరకు జరగనున్న జన్మభూమి కార్యక్రమం గతంలో కంటే భిన్నంగా పక్కా ప్రణాళిక ప్రకారం రూపొందిచారు. ప్రజలను ప్రగతి పథం వైపు తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం పదిరోజుల పాటు జరగనుంది. మొడటిరోజు సంక్షేమం , సంతృప్తి అన్న వాటిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరిగింది. 5 వవిడత జన్మభూమి సభలో వివిధ సంక్షేమ పథకాలకు ఎంపిక కాబడిన లబ్దిదారులకు ధృవపత్రాలను అందచేశారు. రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా సంక్రాంతి సరుకులను ఎమ్మెల్సీ దొరబాబు చేతుల మీదుగా పంపిణీకీ శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని మునిసిపల్ వార్డులు నిమ్మనపల్లె రామసముద్రం మదనపల్లె రూరల్ మండలం లోని మండల కేంద్రాలతో పాటు పంచాయితీ కేంద్రాలలోనూ 5 వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని జన్మభూమి ఆవశ్యకతను వివరించడం తో పాటు సంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు. ఈ నేపథ్యం లో జన్మభూమి కార్యక్రమం పై నాయకుల మనోభావాలు ఈ విధంగా వున్నాయి. అపరచాణక్యుడు చంద్రబాబు నాయుడు ... గంగారపు రామ్‌దాస్ చౌదరి

రూ. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ను అన్ని విధాల అభివృద్ధి దిశలోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. ఓ వైపు రాజధాని అమరావతి నిర్మాణం మరోవైపు పోలవరం వంటి సాగు తాగునీటి ప్రాజెక్టులను ఛాలెంజ్ గా స్వీకరించిన ముఖ్యమంత్రి అదే స్థాయిలో పరిశ్రమలను నెలకొల్పేకీ పెట్టుబడులను రప్పించేకి 68 ఏళ్ల వయసులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారని రామ్‌దాస్ చౌదరి పేర్కొన్నారు.

దార్శనిక పరిపాలకుడు చంద్రబాబు .... బోడిపాటి శ్రీనివాస్

అవిభక్త ఆంధ్రప్రదేశ్ లో తన దార్శనికత తో సైబరాబాదు ను సృష్టించిన చంద్రబాబు ఇపుడు అమరావతిని ప్రపంచ విఖ్యాత రాజధాని నగరం గా తీర్చిదిద్దేకి నిరంతరం కృషి చేస్తున్నారని బోడిపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమం తో పరిపాలనను క్షేత్రస్థాయిలో జనాల ముంగిట తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న కాలానికి అనుగునంగా పేదల సంక్షేమం తన లక్ష్యంగా జన్మభూమి ని మరింత మెరుగులు దిద్దుతున్నారని ఆయన తెలిపారు. అర్హులైన వారికి జన్మభూమి కార్యక్రమం లోనే పింఛను ఇచ్చేకి చర్యలు ప్రారంభించడం దీనికి నిదర్శనం అన్నారు.



ఆయనకు ఆయనే సాటి .... మునిసిపల్ ఛైర్మేన్ కొడవలి శివప్రసాద్



సమాజమే దేవాలయం ... ప్రజలే దేవుళ్లు అన్న పార్టీ వ్యవస్థాపకులు నంద మూరి తారకరామారావు అడుగుజాడల్లో పార్టీని ప్రభుత్వాన్ని నడుపుతూ దేశంలోనే ఆదర్శవంతమైన నాయకుడు గా చంద్రబాబు నాయుడు గౌరవం సంపాదించారని ఛైర్మేన్ కొడవలి శివప్రసాద్ అన్నారు. తెలుగువారి కీర్తిని నాడు ఎన్టీఆర్ దేశవ్యాప్తంగా గర్వించేలా పరిపాలన సాగించారని ... చంద్రబాబు నాయుడు తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపించేలా కృషి చేశారని కొనియాడారు. మదనపల్లె మునిసిపాలిటీలో కోట్లాదిరూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని రోడ్లు కాలువలు వీధి దీపాలు తాగునీటి సమస్య వంటి వాటిని అధిగమించి అభివృద్ధి పథం లో ముందుకు దూసుకువెల్తున్నామని అన్నారు.

సామాజిక న్యాయం తెలుగుదేశం తోనే ..... కార్వాన్ మల్లికార్జున నాయుడు

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే సామాజిక న్యాయం తో ఉద్భవించిందని ...అప్పటి వరకూ రాజకీయ అధికారమన్నదే చూడని బడుగు బలహీన వర్గాలను అక్కున చేర్చుకొని పెద్దపీట వేసిందని కార్వాన్ స్పష్టం చేశారు. దేశంలోనే ఏ ప్రాంతీయ పార్టీకి ఏ నాయకుడికి సాధ్యం కాని రీతిలో సంక్షేమ పథకాలను తెలుగుదేశం ప్రవేశపెట్టిందని కార్వాన్ అన్నారు. సమాజం లోని అన్ని వర్గాలకు సమాన ప్రాతిపదికన ఆర్థిక రాజకీయ సామాజిక గుర్తింపు గౌరవం తెలుగుదేశం తోనే సాధ్యమైందన్నారు. మహిళకు ఆస్థి హక్కు అన్ని వర్గాలకు కార్పొ రేషన్లు ఏర్పాటు వంటి జనరంజక పరిపాలన అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కిందన్నారు. ఇంటింటా సంక్షేమం సౌభాగ్యం అన్న లక్ష్యం తో తెలుగుదేశం ప్రభుత్వం నవ్యాంధ్ర అభివృద్ధికి నడుం కట్టిందన్నారు. కార్యక్రమం లో మునిసిపల్ వైఎస్ ఛైర్మేన్ జోళపాలెం భవానీ ప్రసాద్ రాష్ట్ర మైనారిటీ ప్రచార కార్యదర్శి ఎస్ఏ మస్తాన్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మేన్ శ్రీరాం చినబాబు జిల్లా అధికార ప్రతినిధి రాటకొండ మధుబాబు ఆసుపత్రి కమిటీ ఛైర్మేన్ పోతుల విజయకుమార్ కౌన్సిలర్లు నీలకంఠ నాగరాజు ఆంజనేయులు రమణ బాబు నాయుడు లక్ష్మీదేవి రాధ ఝాన్సీ పులి మహాలక్ష్మీ పులి మోహన్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ మోడెం సిద్దప్ప వివిధ శాఖల అధికారులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు డ్వాక్రా మహిళలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధి పట్ల

ముఖ్యమంత్రికి కొరవడిన చిత్తశుద్ధి

- హజ్‌హౌస్ మినహా ఏ ఒక్క అభివృద్ధి పథకం అమలుకు నోచుకోనివైనం
- జిల్లా టీడీపీ మైనార్టీ నాయకుల వైపు దృష్టి సారించని సీఎం
- నిరాశానిస్ప ృహలో కడపజిల్లా మైనార్టీ ప్రజలు
- సీఎం చంద్రబాబు తీరుపై కస్సుబుస్సుమంటున్న జిల్లా మైనార్టీలు





కడప, జనవరి 2 మనం బ్యూరో న్యూస్ : జిల్లాలో పలు రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నా జిల్లాలో కీలకవర్గమైన ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ కల్పించడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం బీజేపీతో చంద్రబాబు కుమ్మక్కై ముస్లింల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ముఖ్యంగా కడప జిల్లాలోని మైనార్టీలకు పెద్దపీట వేయడం లేదన్న ఊహాగానాలు వినవస్తున్నాయి. ముఖ్యంగా టీడీపీలో ఎంతోకాలంగా కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న మైనార్టీ నాయకులకు పెద్దపీట వేయడం లేదన్న ఆరోపణలు వున్నాయి. రాజకీయ లబ్దికోసం పలు జిల్లాలో మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నా కడప జిల్లాలో మాత్రం టీడీపీలో వున్నమైనార్టీల పట్ల ముఖ్యమంత్రి గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేకశ్రద్ధ కల్పించకపోవడంతో కడప నియోజకవర్గ మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు. జిల్లా మైనార్టీలను అక్కున చేర్చుకోవాలన్న తలంపు ముఖ్యమంత్రిలో రాకపోవడం దురదృష్టకరమని పలువురు మైనార్టీ ప్రముఖులు వాపోతున్నారు. కడప జిల్లాలో బలమైన మైనార్టీ వర్గాన్ని దగ్గరచేర్చుకునేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యక్రమాలు జిల్లాలో చేపట్టడం లేదన్న విమర్శలు వున్నాయి. కడప నియోజకవర్గాన్ని మైనార్టీలకు కేటాయిస్తామని పలు సందర్భాల్లో చెబుతున్నప్పటికీ చివరకు ఎన్నికలు వచ్చే సమయానికి కడప నియోజకవర్గాన్ని ఇతర వర్గాలకు కేటాయిస్తుండడంతో మైనార్టీ నాయకులు ఒకింత నిరాశకు గురవుతున్నారు. దీంతో మైనార్టీ ఓటర్లు కూడా టీడీపీ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గెలుపోటములు ఎలా వున్నా ఇచ్చిన మాట ప్రకారం సీఎం కడప నియోజకవర్గాన్ని మైనార్టీలకు కేటాయించడం లేదన్నఅపవాదు నెలకొంది. కడప నియోజకవర్గానికి సంబంధించి సీనియర్ నాయకుడు రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్‌గా వుంటూ క్రియాశీలక పాత్ర వహిస్తున్న అమీర్‌బాబుకు ఇంతవరకు ఎటువంటి అవకాశం కల్పించకపోవడం పట్ల మైనార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఏ కార్యక్రమం నిర్వహించినా ఆయన ఆ కార్యక్రమంలో ముందుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రధాన భూమిక వహిస్తున్నారు. కార్యక్రమాలకు అమీర్‌బాబు హాజరైతే ఆ కార్యక్రమం ఓ నిండు కుండలా వుంటూ విజయవంతమవుతూ వస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కారణంగా వచ్చే ఎన్నికల్లో అయినా ఆయనకు కడప నియోజకవర్గ సీటును కేటాయించాలని మైనార్టీ ప్రజలు కోరుతున్నారు.అదేవిధంగా సుబాన్‌బాష కూడా తెదేపాలో కీలకమైన యువజన నాయకుడుగా వుంటున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ ఇంతవరకు ఆయనకు ఎటువంటి ప్రాధాన్యత కల్పించలేదు. ఇటీవల కాలంలో ఆయన ఒకింత నిరాశకు గురై తనకు న్యాయం చేయాలని తెదేపా నాయకులను కోరడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ను కూడా కలిశారు. క్రీడల పట్ల పూర్తి అవగాహన వున్న సుబాన్‌బాషకు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా నియమించాలని కడప జిల్లా క్రీడాకారులు కోరుతున్నారు. ఇక మాజీ మంత్రి ఖలీల్‌బాష తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ఆయనకు మైనార్టీల్లో మంచి పేరున్నా పార్టీ పరంగా కొంత అభిప్రాయబేధాలు వున్నట్లు తెలుస్తోంది. మైనార్టీ నాయకుడుగా ఓ వర్గాన్ని ఏర్పరచుకొని రెండుమార్లు టీడీపీ అభ్యర్థిగా ఆయన కడప నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆ తరువాత ఆయన పార్టీకి దూరం కావడంతో ఆయన ప్రాబల్యం తగ్గింది. ఇక డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా కూడా ఎమ్మెల్యే సీటును ఆశిస్తున్నారు. వైకాపా నుంచి గెలిచినప్పటికీ పార్టీ సీనియర్ నాయకుల అభ్యర్థన మేరకు ఆయన వైకాపాను వీడి టీడీపీలో చేరారు. కారణంగా అటువంటి నాయకునికి కూడా న్యాయం చేయాలని మైనార్టీలు కోరుతున్నారు. ఏది ఏమైనా రాజకీయాలలో మైనార్టీలకు న్యాయం చేయాలని అలాంటి సందర్భంలోనే కడప నియోజకవర్గ సీటు మైనార్టీపరమవుతుందని మైనార్టీలు అభిప్రా యపడుతున్నారు. కాగా కడపలో హజ్‌హౌస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన విషయం విదితమే. పనులు కొనసాగుతూనే వున్నాయి. హజ్‌హౌస్ నిర్మాణమైతే కొంతమేర మైనార్టీలకు మేలు జరుగుతుంది. కానీ కడపలో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి తరువాత మాట మార్చడం కూడా మైనార్టీల ఆగ్రహానికి సీఎం గురికావాల్సి వచ్చింది. అయితే ఉర్దూ విశ్వవిద్యాలయం స్థానంలో కడపలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ హామీ ఇంతవరకు నెరవేరలేదు. అలాగే యునానీ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.అది కూడా ఇంతవరకు నెరవేరలేదు. మైనార్టీ విద్యార్థులకు లాభం చేకూర్చే విధంగా ప్రతిష్టాకరమైన విద్యాసంస్థను కడపలో నెలకొల్పాలని మైనార్టీలు కోరుతున్నారు. ముఖ్యంగా యునాని మెడికల్ కళాశాలను కడపలో నెలకొల్పాలని మైనార్టీ విద్యార్థులు కోరుతున్నారు. అలాగే గృహ నిర్మాణాల కేటాయింపులో మైనార్టీలకు కోటా కేటాయించాలని మైనార్టీ వర్గాలు కోరుతున్నాయి. ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థులకు తగు న్యాయం చేయాలని ఇప్పటికే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, ఇంకా సమయాన్ని నష్టపోకుండా విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎన్ని కార్యక్రమాలు వున్నా వందల మంది విద్యార్థులు ఇప్పటికే రెండు విద్యాసంవత్సరాల కాలాన్ని నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. కారణంగా ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థులకు ముఖ్యమంత్రి న్యాయం త్వరితగతిన చేయిస్తే ఆ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆయనకు రుణపడి వుంటారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. కాగా ముస్లిం మైనార్టీలు ఇంజనీరింగ్ విద్యలో అభివృద్ధి చేయాలన్న తలంపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలుత అధికారంలోకి వచ్చిన వెంటనే కడపలో మదీనా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రాయలసీమలోనే మొట్టమొదటి మైనార్టీ ఇంజనీరింగ్ కళాశాలగా మదీనా ఇంజనీరింగ్ కళాశాల పేరొందింది. అయితే కళాశాల యాజమాన్యంలోని సభ్యుల మధ్య నెలకొన్న అభిప్రాయ బేధాలతో ఎంతో ప్రతిష్టాకరంగా వుంటూ మైనార్టీ కళాశాలలకే ఆదర్శంగా వుంటూ వచ్చిన మదీనా ఇంజనీరింగ్ కళాశాల మూతపడింది. ప్రభుత్వం ఈ విషయంగా జోక్యం చేసుకొని మదీనా ఇంజనీరింగ్ కళాశాలను తిరిగి తెరిపించేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కడపతో పాటు రాయలసీమ ముస్లిం నాయకులు కోరుతున్నారు. కాగా ఇటీవల రాజమహేంద్రవరంలో ఓ మసీదులో మౌజన్‌ను దుండగులు హత్య చేసిన విషయం విదితమేనని ఇటువంటి సంఘటనలు జరగకుండా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి మచ్చ రాకుండా వుండేందుకు దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్రంలో మరే ప్రాంతంలో కూడా ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని అంతేకాకుండా మైనార్టీ అధికారులు, సిబ్బందిపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురావాలని మైనార్టీలు కోరుతున్నారు. అదేవిధంగా మైనార్టీలకు ఇచ్చేనాలుగు శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలని మైనార్టీ విద్యార్థులు కోరుతున్నారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి చంద్రబాబు 2018 లేదా 19 ఎన్నికల్లో మైనార్టీల మెప్పు పొందాలంటే మైనార్టీలు అధికంగా వున్న ప్రాంతాల్లో ముఖ్యంగా కడప లాంటి నియోజకవర్గాల్లో మైనార్టీ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా మైనార్టీలు అభివృద్ధి చెందేలా రూపొందించిన పథకాలతో పాటు వారి అభివృద్ధికి నూతన కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుందన్న అభిప్రాయం మైనార్టీల నుంచి వ్యక్తమవుతోంది.



నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. **కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?**
1) 64 2) 87 3) 96 4) 101

2. **జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం లోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?**
1) 120 2) 210
3) 246 4) 301

3. **ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?**
1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
3) 1, 2 4) పైవేవీ కావు

4. **జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?**
1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి

5. **జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?**
1) సభ్యుల్లో 1/4 వంతు
2) సభ్యుల్లో 1/2
3) మొత్తం సభ్యులు
4) సభ్యుల్లో 10 వంతు

6. **ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?**
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు

7. **ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?**
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు

8. **కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?**
1) రూ.75 లక్షల వరకు
2) రూ.1 కోటి వరకు
3) రూ.3 వరకు
4) రూ.5 కోట్ల వరకు

9. **జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?**
1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
3) ఐపీసీ కోడ్ 4) హెచ్‌ఎస్‌ఎన్ కోడ్

10. **జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?**
1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్

11. **జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో Anti Profiteering తో కలిగే ప్రయోజనం?**
1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
4) పైవన్నీ

12. **ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గంచి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?**
1) రిటర్న్ దాఖలు చేయడం
2) ఇన్‌వాయిస్ రూపొందించడం
3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
4) పైవేవీకావు

13. **జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?**
1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
4) పైవేవీకావు

14. **జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?**
1) 2 2) 3 3) 4 4) 5

15. **బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?**
1) 1 శాతం 2) 2 శాతం
3) 3 శాతం 4) 4 శాతం

16. **ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?**
1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
3) ఎలెక్ట్రిసిటీ 4) పైవన్నీ

17. **జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?**
1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
3) మూడేళ్లు 4) రెండేళ్లు

18. **జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?**
1) 2014 - 15 2) 2015-16
3) 2016-17 4) 2017-18

19. **జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?**
1) 12 శాతం 2) 13 శాతం
3) 14 శాతం 4) 15 శాతం

20. **నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
1) ఫరీదీబాద్ 2) న్యూఢిల్లీ
3) గుర్గావ్ 4) ఆగ్రా

21. **కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?**
1) ధరల నియంత్రణ
2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ

22. **వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?**
1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
3) జీఎస్టీ కౌన్సిల్
4) జీఎస్పీ (GST Suvidha Provider)

23. **జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?**
1) 10404 2) 14404
3) 14440 4) 10444

24. **జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?**
1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్

25. **ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?**
1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
3) ఆగ్రా 4) న్యూఢిల్లీ

26. **జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?**
1) 126 2) 266
3) 366 (12A) 4) 441 (2B)

27. **కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?**
1) సెజ్ వ్యవహారాలు
2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
3) 1, 2 4) పైవేవీకావు

28. **ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్‌ఎస్ ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?**
1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ

29. **జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?**
1) 10 శాతం 2) 90 శాతం
3) 80 శాతం 4) 20 శాతం

30. **జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?**
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం

31. **రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?**
1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
3) ప్రాధాన్యతా డీలర్
4) హెచ్‌ఎస్‌ఎన్ డీలర్

32. **జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?**
1) బీఎన్ 2) యూఐఎన్
3) యూడీఐ 4) టీఏపీ

33. **కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?**
1) 3 శాతం 2) 17 శాతం
3) 18 శాతం 4) 0.25 శాతం

34. **వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?**
1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
2) వినియోగదారుల సంక్షేమ నిధి
3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4;	2) 3;	3) 3;	4) 2;
5) 2;	6) 1;	7) 2;	8) 1;
9) 4;	10) 4;	11) 1;	12) 3;
13) 2;	14) 3;	15) 3;	16) 4;
17) 1;	18) 2;	19) 3;	20) 1;
21) 4;	22) 1;	23) 2;	24) 3;
25) 1;	26) 3;	27) 3;	28) 1;
29) 2;	30) 4;	31) 2;	32) 2;
33) 4;	34) 2.		

పర్యావరణం

1. **ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?**
1) 2001-10 2) 2011-20
3) 2021-30 4) 1991 - 2000

2. **'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?**
1) ఏప్రిల్ 22 2) మే 22
3) జూన్ 20 4) డిసెంబర్ 21

3. **Convention on Biological Diversity అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?**
1) యునెస్కో 2) యూఎన్‌ఈపీ
3) 1, 2 4) ఏదీకాదు

4. **భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?**
1) పశ్చిమ కనుమలు
2) ఈశాన్య హిమాలయాలు
3) తూర్పు కనుమలు
4) అండమాన్ నికోబార్ దీవులు

5. **Conservation International అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?**
1) మెక్సికో 2) నైరోబీ
3) లండన్ 4) వాషింగ్టన్

6. **ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?**
1) శ్రీలంక 2) వెనెజువెలా
3) కొలంబియా 4) ఇండోనేసియా

7. **భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?**
1) 46 2) 48
3) 50 4) 52

8. **జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?**
1) 1993 2) 1994
3) 1995 4) 1996

9. **నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?**
1) చెన్నై 2) బెంగళూరు
3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్

10. **యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
1) జెనీవా 2) న్యూఢిల్లీ
3) వాషింగ్టన్ 4) నైరోబీ

11. **దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?**
1) గిర్ అడవులు
2) వేనాడ్ అభయారణ్యం
3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ

12. **రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?**
1) ఎకోటైప్ 2) ఎకోటోన్
3) సిన్‌టైప్ 4) ఇకార్డ్

13. **ఆవరణ వ్యవస్థ (Eco system) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?**
1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్

14. **ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?**
1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
3) హెకెల్ 4) ఓడం

15. **ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?**
1) జనాభా 2) జీవ మండలం
3) జీవ సమాజం 4) జీవగోళం

16. **కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?**
1) ఆకురాల్చే అడవి
2) వర్షాధార అడవి
3) గడ్డి నేల
4) టండ్రా

17. **దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?**
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2 ;	2) 2;	3) 2;	4) 1;
5) 4;	6) 1;	7) 3;	8) 1;
9) 1;	10) 4;	11) 1;	12) 2;
13) 1;	14) 1;	15) 3;	16) 4;
17) 1.			

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
   1) HDFC Bank 2) Axis Bank
   3) Oriental Bank of Commerce
   4) Punjab National Bank
   5) None of these
2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
   1) Cambodia 2) Sri Lanka
   3) Thailand 4) Myanmar
   5) Nepal
3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
   1) Bangalore 2) Jaipur
   3) Hyderabad 4) Kochi
   5) Chennai
4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
   1) Amish Tripathi
   2) Amitav Ghosh
   3) Cyrus Mistry
   4) Akhil Sharma
   5) Chetan Bhagat
5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
   1) Iran 2) Malaysia
   3) Indonesia 4) Pakistan
   5) Afghanistan
6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
   1) Singapore 2) Thailand
   3) South Korea 4) Japan
   5) Philippines
7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
   1) Xi Jinping 2) Jacob Zuma
   3) Vladimir Putin
   4) Narendra Modi
   5) Michel Temer
8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
   1) New Delhi 2) Mumbai
   3) Agra 4) Ahmedabad
   5) Jaipur
9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
   1) Nepal 2) Sri Lanka
   3) Myanmar 4) Bhutan
   5) Cambodia
10. Liliane Bettencourt, the world's



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జనరల్ అవేర్‌నెస్

wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
   1) Germany 2) France
   3) UK 4) USA
   5) Italy
11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
   1) Gold Coast 2) Perth
   3) Sydney 4) Melbourne
   5) Brisbane
12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
   1) Aparna Pande
   2) Shyam Saran
   3) Shivshankar Menon
   4) Harsh V. Pant 5) Prashant Jha
13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
   1) Brazil 2) Germany
   3) Russia 4) South Africa
   5) France
14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
   1) Mexico 2) Belize
   3) Honduras 4) Guatemala
   5) El Salvador
15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
   1) Kyrgyzstan 2) Armenia
   3) Belarus 4) Azerbaijan
   5) None of these
16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
   1) England 2) Scotland
   3) India 4) South Africa
   5) Canada
17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
   1) USA 2) UK
   3) Australia 4) New Zealand
   5) None of these
18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
   1) Nepal 2) Bhutan
   3) Bangladesh 4) India
   5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice

Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice

The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఇంగ్లీష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.

1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
   "She likes being admired".
   1) She likes to admiring others
   2) She likes admiring others
   3) She likes people admiring her
   4) She would like if she admired others.
2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
   Everyone in the village liked Rip.
   1) Rip liked everyone in the village
   2) Rip was liked by everyone in the village
   3) Everyone liked Rip
   4) Rip was being liked by every one in the village
3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
   1) A nice house is had by them
   2) I am not fitted by my shoes
   3) A Greek goddess is resembled by Sriya
   4) The furniture was broken up for firewood
4. Identify the correct passive voice for the following sentence.
   (TSPSC Gurukulam - 2017)
   All the ministers will see the PM off at the airport.
   1) The PM will seen be off at the air port by all the ministers
   2) The PM will be see off by all the ministers at the airport
   3) The PM will be seen off by all the ministers at the airport
   4) The PM will be saw off all the ministers at the airport
5. How did you break this glass without using any tool?
   (TSPSC Gurukulam - 2017)
   1) How did the glass be broken without using any tool?
   2) How is this glass broken by you without using any tool?
   3) How would be this glass broken without using any tool?
   4) How was this glass broken by you without using any tool?
6. The matter will have to be dealt with urgently.
   1) We have to dealt with the matter urgently
   2) We had to deal with the matter urgently
   3) We will have to deal with the matter urgently
   4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

కడప

లూయిా బ్రెయిలీ జన్మదినం సందర్భంగా క్రీడాపోటీలు

కడప స్పోర్ట్స్, జనవరి 2 మనం న్యూస్ : లూయిాబ్రెయిలీ 210వ జన్మదినం సందర్భంగా నేడు ప్రభుత్వ అంధుల పాఠశాలలో అంధుల ఆరాధ్యదైవం లూయిాబ్రెయిల్ విగ్రహానికి సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు వాణి పూలమాల వేసి నివాళులర్పించి క్రీడాపోటీలను ప్రారంభించనున్నారు. మరుసటి రోజు గురువారం ఉదయం 10 విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సభాభవనం డిబ్లాక్ కొత్త కలెక్టరేట్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున జిల్లాలోని ప్రభుత్వ శాఖలలో పాఠశాలో బ్యాంకులలో పనిచేస్తున్న అన్ని కేడర్లలోని ప్రభుత్వ అంధ ఉద్యోగులు పై కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బుధ, గురు, శుక్రవారాలలో లూయిాబ్రెయిలీ జన్మదినం సందర్భంగా ఆటల పోటీలు, సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా కార్యక్రమాల్లో పాల్గొనే అంధ ఉద్యోగులకు ఆన్‌డ్యూటీగా పరిగణిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని వాణి ఒక ప్రకటనలో తెలిపారు.

మీ సేవలు మరువలేనివి రిటైర్మెంట్ సన్మాన సభలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్

కడప క్రైం, జనవరి 2 మనం న్యూస్ : పోలీసు శాఖకు సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన వారిని శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుదని రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆర్ఐ డిసెంబర్ నెలాఖరున పదవీ విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పదవీ విరమణ తర్వాత ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజశేఖర్, రిటైరైన సిబ్బం ది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పొందిన వారిలో యస్.సయ్యద్ మియా డీసీఆర్బీ ఎస్సై, జె.ప్రసాదరావు డిఆర్ ఆర్ఎస్సై కడప, సి.సుబ్బారెడ్డి ఎఆర్‌హెచ్‌సీ 282లు ఉన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శిగా అనిల్

బద్వేలు ,జనవరి02 (మనం న్యూస్): ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శిగా బి.అనిల్‌కుమార్ ఎన్నికైనట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్28,29,30 తేదిలలో జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలపై ఎప్పటికపుడు ఉద్యమాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఇప్పటికే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలో లక్షలాదిమంది విద్యార్థులతో ఉద్యమాలు నిర్వహించామని, నియోజకవర్గంలో సంక్షేమ హాస్టళ్ల మూసివేతపై మౌలిక సదుపాయాలపై ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. విద్యార్థుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను గుర్తించి తనను ఏరియా కార్యదర్శిగా ఎన్ను కోవడం సంతోషంగా ఉందన్నారు. ముున్ముందు మరిన్ని విద్యారంగ సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి తన శక్తివంచనలేకుండా కృషిచేస్తానన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

సిద్ధవటం, జనవరి 2 మనం న్యూస్ : ప్రజల సమస్యల కోసమే జన్మభూమి నీరుచెట్టు అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టారని మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బ్రహ్మయ్య అన్నారు. మండల కేంద్రమైన సిద్ధవటం మండలంలోని లింగంపల్లి, కడపాయపల్లి, పంచాయితీలలో మంగళవారం తహశీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ జయసింహలు రెండు టీములుగా ఈ జన్మభూమి కార్యక్రమాన్ని రెండు పంచాయితీలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ ఆర్.నరసింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆర్.ఎ.లక్ష్మీదేవి, ఎన్.లక్ష్మీదేవి, వారు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజల బాగు కోసం సమస్యలు తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంత మంది అధికారులను మన ఇంటి వద్దకు తెప్పిం చారని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, అర్హులైన వారికి పంచిపెట్టడం జరిగిందన్నారు.క్యాంప్‌ను ఏర్పాటు చేసి వారికి కావల్సిన వాటిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమునిరెడ్డి, వెటర్నరీ డాక్టర్లు, విఆర్‌ఓలు, ఏఓ సుధీర్, ఈఓపిఆర్‌డి సోమశేఖర్ రెడ్డి, మరికొంత మంది అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి విశేష స్పందన



బ్రహ్మంగారిమఠం ,జనవరి02 (మనం న్యూస్):
మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలోని సోమిరెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జన్మభూమి మా ఊరు కార్యక్రమం మండలాధ్యక్షుని ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులందరూ హాజరయ్యారు.ముఖ్య అతిథిగా హాజరైన మైదుకూరు టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం అన్ని విధాల వెనుకబడి ఉందని బ్రహ్మంగారిమఠం పేదలు అధికంగా ఉన్నారని గతంలో తెలుగుగంగ రిజర్వాయర్‌కు అరకొర నీరు ఉండడం వలన రైతులు పంటలు పండించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని, కాలువలలో చెట్లు అధికంగా ఉన్నాయని ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామని అందుకోసమే తెలుగుగంగ రిజర్వాయర్‌లో 7 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఇంకా అక్కడక్కడా లైనింగ్ పనులు నిలిచిపోయాయని వాటికి కూడా ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయించి పనులను చేపట్టేలా చూస్తామని బ్రహ్మంగారిమఠం నుంచి చౌదరివారిపల్లె వరకు రోడ్డు మరమ్మతులకు రూ.16కోట్లు అవుతుందని త్వరలో నిధులు మంజూరు చేయించేలా చేస్తానని ఎద్దులాయపల్లె గ్రామంలో 130 కేవీ . విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మరమ్మతులు జరుగుతున్నాయని మండలంలో అధికంగా భూ సమస్యలు ఉన్నాయని కొంతమంది రైతులు నా దృష్టికి తెస్తున్నారని తహశీల్దారు ఆన్‌లైన్ చేయడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులకు ఉన్న భూములను తహశీల్దారు ఇబ్బందులు పెట్టకుండా అన్నిపత్రాలు సరిచూసుకుని ఆన్‌లైన్ చేయాలన్నారు. ఇప్పటికే బ్రహ్మంగారిమఠంలో అభివృద్ధికొరకు ప్రత్యేక కమిటి వేసి ఉన్నారని కమిటీ వారు మండలంలో వేసిన సమస్యలను సరిచూస్తున్నారని త్వరలో సమస్యలన్ని కూడా పరిష్కరించే దిశలో చూస్తామని అలాగే మండలంలో అధికారులు ప్రతి ఒక్కరూ రైతులు మరియు గ్రామాలలో ఉన్న సమస్యలపై న్యాయం చేసేవిధంగా ఉండాలన్నారు. సీటీబావి భూములలో ధనికులు ఆక్రమించుకుని ఉన్నారని సీపీ ఎం మండల కార్యదర్శి వై.గురివిరెడ్డి , కార్యకర్తలతో సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చారని, కావున వెంటనే తహశీల్దారు అక్కడ ఉన్న సమస్యలపై చర్చించి సోమిరెడ్డిపల్లె , మదిరెడ్డిపల్లె, గొల్లపల్లె గ్రామస్థులకు సీటీబావి భూములను భూమి లేని నిరుపేదలకు పంచిపెట్టాలని ఆయన సమావేశంలో తెలిపారు. కావున తహశీల్దారు సీటిబావి భూములలోకి వెళ్లి భూములు ఎవరైనా ఆక్రమించుకున్నారా లేదా అని పరిశీలించాలని త్వరలో ఆర్డీవో తహశీల్దారు సీటి బావి భూముల వద్దకు వెళ్లి పరిశీలించాలని ఆయన తెలిపారు. ఎంపీపీ దేవర్ల చక్రవర్తి మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలో సమస్యలు అధికంగా ఉన్నాయని, అధికారులు మాత్రం సమస్యలపై స్పందించడం లేదని గ్రామస్థులు మొరపెట్టుకుంటున్నారని మండలంలో అధికంగా భూ సమస్యలు, ఇంటిపట్టాల కొరకు నా దృష్టికి వస్తున్నాయని కావున అధికారులు సమస్యలను పరిష్కరించే దిశలో ముందుండాలని బ్రహ్మంగారిమఠం పవిత్రమైన పుణ్యక్షేత్రమైనందున దేశదేశాలనుంచి భక్తులు బ్రహ్మంగారిమఠంకు వస్తుంటారని కానీ మఠం చుట్టూ ఊర పందులు అధికంగా ఉన్నాయని ఎంతో పవిత్రతతో దూర ప్రాంతాల నుంచి వివిధ వాహనాలలో భక్తులు బ్రహ్మంగారిమఠానికి చేరుకుని తమ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించుకుని ఉంటారని పూలమాలలు వాహ నాలకు వేసుకుని ఉంటారని పందులు పూలమాలలు లాక్కుని అపరిశుభ్రం చేస్తున్నాయని ఎంతోమంది యాత్రికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా వాటిపై చర్యలు తీసుకోవడం లేదని, గ్రామం చుట్టూ పంట పొలాలు కూడా పెట్టుకుని ఉన్నా ఊరపందులు పంట పొలాలలోకి వెళ్లి నాశనం చేస్తున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని ఈ విషయంపై అధికారులు మాత్రం ఏమి పట్టించుకోవడంలేదని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషిచేయాలని ఆయన సమావేశంలో కోరారు. బ్రహ్మంగారిమఠం అభివృద్ధి పథంలో నడిపించేందుకు మన మండలానికి చెందిన నాయకులు మైదుకూరు ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని రాబోవు రోజులలో కూడా మరెన్నో అభివృద్ధి పనులు చేపడతారని ఆయన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దారు దామోదర్‌రెడ్డి, ఎంఈవో పుల్లయ్య, సర్పంచ్ శ్రీదేవమ్మ , ఇరిగేషన్ ఏఈ రామసుబ్బారెడ్డి, ఏఓమల్లికార్జున, పీఆర్ఏఈ సుబ్రమణ్యం, ఏడి క్రిష్టయ్య,ఏపీఎం వేణుగోపాల్‌రెడ్డి, ఏపీవో, ఆర్ఐ యానాదయ్య ఎంపీటీసీలు రామయ్య, గుర్రయ్య, ఈవోపీఆర్‌డి రామచంద్రారెడ్డి, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలు తీర్చేందుకే జన్మభూమిమా ఊరు



రాయచోటి, జనవరి 2, మనం న్యూస్:ప్రజా సమస్యలు తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబులు పేర్కొన్నారు. మంగళవారం 1,2,3,31వ వార్డులకు సంబంధించిన స్థానిక మార్కెట్‌యార్డు నందు జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్‌రెడ్డి, ప్రసాద్‌బాబులు మాట్లాడుతూ పజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నా పరిష్కరించాలని, వారికి సక్రమంగా ప్రభుత్వ ఫలాలు వర్తింప చేయాలనే ఉన్నత లక్ష్యంతో గడిచిన మూడున్నర సంవత్సర ప్రభుత్వ కాలంలో నాలుగు విడతలు జన్మభూమి కార్యక్రమాలు చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేసుకొని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు నివాస ప్రాంతాలకే ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కారమార్గం చూపిస్తారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా రాష్ట్రాభివృద్ధి విషయంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఏమాత్రం వెనుకంజ వేయలేదని, ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని పనిచేసే ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు అర్హులందరికీ అందజేశామని, మిగిలిన వారికి ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులై ఉండి రేషన్‌కార్డులు, పింఛన్లు లేని వారికి వెంటనే మంజూరు చేయిస్తామన్నారు. అలాగే ప్రతి పేదవారికి పక్కా గృహాలు మంజూరు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, మునిసిపల్ ఛైర్‌పర్సన్ నసీబున్‌ఖానమ్, మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జగన్‌మోహన్‌రాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి రవీంద్రయాదవ్, టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మనోహర్, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ ఇందాదుల్లా, కోఆప్షన్ సలావుద్దీన్, కౌన్సిర్లు రాజమనోహర్, వెంకటరమణ, మలిగెల ప్యారీ, ఆనందరెడ్డి, సహదేవ, అమరనాథ, రశీద్, టీడీపీ నాయకులు సుగవాసి జానకిరాం, మన్నేరు రామాంజనేయులు, బొగ్గుల బాష, సుగవాసి ఈశ్వరప్రసాద్, కొట్టే శేఖర్, కొట్టే శ్రీనివాసులు, గోపి, కేసీ ప్రసాద్, మహబూబ్‌అలీఖాన్, రాజేష్, సుబ్రమణ్యం, వాటర్‌ప్లాంటు కిశోర్, కొప్పుల గంగిరెడ్డి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమం బహు సంతృప్తికరం

గాలివీడు, జనవరి 2, మనం న్యూస్:
ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉన్నాయని స్థానిక ఎస్సీ వసతి గృహ సంక్షేమాధికారి కైలాస్‌నాధ్ పేర్కొన్నారు. మంగళవారం సంక్షేమం సంతృప్తి కార్యక్రమంలో భాగంగా ఎస్సీ వసతి గృహం నుండి బస్టాండు వరకు వసతి గృహ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి బస్టాండులో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పించిందన్నారు. రాత్రులందు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ట్యూటర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నూలివీడు సంక్షేమ వసతి గృహ అధికారి నూరుల్లా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమం

విస్మరించిన పార్టీలకు పతనం తప్పదు

– ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు

అమరా పురుషోత్తం



నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 02 :రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యుల సంక్షేమంపై వివక్షత చూపుతూ విస్మరిస్తున్నాయని, అలాంటి పార్టీలకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పతనం తప్పదని ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు అమరా పురుషోత్తం అన్నారు. మంగళవారం ఆయన నాయుడుపేటలో మాట్లాడుతూ రాజకీయ లబ్ది కొరకు ప్రధాన రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులను వాడుకుంటున్నారని, వారి సంక్షేమంపై వివక్షత చూపుతున్నారని అన్నారు. కులాలకు చెందిన కుల వృత్తులను ప్రోత్సహించే రాజకీయ పార్టీలు ఆర్య వైశ్యులపట్ల వివక్షత తగదన్నారు. కాపులను బిసిల్లో చేర్చినట్లు వారికి ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపరచినట్లు ఆర్యవైశ్యులకు కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆర్థికంగా బలపరచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, కాపు కార్పొరేషన్‌లతోపాటు ప్రభుత్వం ఆర్య వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్య వైశ్యులలో అందరూ ధనవంతులు లేరని, వారిలో కూడా నిరుపేదలు వున్నారని, ప్రభుత్వం అట్టివారిని గుర్తించాలని సూచించారు. రాజకీయ పార్టీలు రాజ కీయాలలో ఆర్య వైశ్యుల పట్ల చి న్నచూపు చూస్తు్న్నాయని అన్నా రు. కాపులతో స మానంగా ఆర్య వైశ్యులకు కూడా రాజకీయాలలో సమ ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. ఎంతోమంది నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాలవారు ఆర్థికంగా వెను కబడి సతమతమవుతున్నారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యుల సంక్షేమంపై దృష్టి సారించి వారిని ఆర్థికంగా అభివృద్ధి పరచాలని, లేకుంటే ఆయా పార్టీల మనుగడ కోల్పోతారని ఆయన అన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన జన్మభూమి-మావూరు

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 02 : భూమి-మావూరు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. మొదటగా మండలంలో తిమ్మాజీ కండ్రిగ, చిలమత్తూరు గ్రామ పంచా యతీలలో జన్మభూమి-మావూరు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండలం అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, వారి అభివృద్ధే ధ్యేయంగా జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందేలా చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్‌లు, రాయితీ రుణాలు తదితర అంశాలతో కూడిన పథకాలు అసలైన నిరుపేదలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా.. లేదా...తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. టీడీపీ ప్రభుత్వ హాయంలోపేదల అభ్యున్నతి కొరకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రారంభించారని, వాటిని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లే బాధ్యత, అధికారులు, పార్టీ కార్యకర్తలపై వుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను అసలైన లబ్దిదారులను గుర్తించే భాధ్యత అధికారులపై వుందని, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ అభివృద్ధి చెందా లనేదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. తిమ్మాజీ కండ్రిగ,



చిలమత్తూరు గ్రామాలలో ప్రజలు ఎదు ర్కొంటున్న అనేక సమస్యలపై నాయకులు, అధికారుల దృష్టికి వినతి పత్రాల ద్వారా వారి వారి సమస్యలను విన్నవించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభు త్వాధి కారులు సిద్ధంగా వున్నారని ఆయన అ న్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మైత్రేయ, ఎంపీడీఓ శివయ్య, డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఉమా మహేశ్వరి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ భవాని, వైద్యులు, ఐకెపి సిసి మునెయ్య, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, ఎంపిపి తుపాకుల కన్నెమ్మ, టీడీపీ నాయకులు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఏసుదాసు, రామ య్య, డాక్టర్ చెన్నకేశవులు, రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, మునుస్వామిలతోపాటు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమి-మావూరులో పాల్గొన్న వేనాటి

సూళ్లూరుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 02 : మండలంలోని ఎన్‌వి కండ్రిగ పంచాయతీ సర్వారెడ్డి కండ్రిగ గ్రామంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఆదేశాల మేరకు 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో తహసిల్దార్ ఎ.శ్రీనివాసులు రావు అధ్యక్షతన ప్రారంభమైంది. మొదట వందేమాతం గీతాన్ని పిల్లలు ఆలపి ంచారు. తహసిల్దార్ మాట్లాడుతూ 2 నుంచి 11వ తేదీ వరకు ఈ జన్మభూమి-మావూరు కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మండ లంలో అధి కారులు 4 టీములుగా 4 పంచా యతీలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 7,8,9 తేదీలలో ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా అధికారులు అక్క డకు వెళ్లాల్సి వున్నందున ఆ తేదీలలో అధికా రులందరూ ఫ్లెమింగో ఫెస్టివల్ కు హాజర వుతారన్నారు. జన్మభూమిలో సమస్యలు స్మశనా లు, రహదారులు, విద్యుత్, పెన్షన్లు తదితర సమస్యలలో కొన్నింటిని అప్పటికప్పుడే పరిష్క రిస్తామన్నారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జన్మభూ మి-మావూరు కార్యక్రమం ముఖ్య





ఉద్దేశ్యం ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని తెలుసుకునేందుకు, ప్రజల సమస్యలు పరిష్క రించుకునేందుకు అని తెలిపారు. సర్వారెడ్డి కండ్రిగలో రైతులకు రుణమాఫీ మూడు విడ తలుగా రూ.71, 56,000లు చేరిందన్నారు. అంగ న్‌వాడీ భవనం నిర్మాణానికి రూ.7 లక్షలు, తాగు నీటికి రూ.20 లక్షలు ప్రభుత్వం నిధులు కేటాయి ంచారన్నారు. చంద్రన్న బీమా ప్రజలకు సరిగా అందుతు ందన్నారు. సర్వారెడ్డి కండ్రిగకు చెందిన ఎద్దల తిరుపతయ్య రోడ్డు ప్రమాదంలో చనిపోగా అతని కుటుంబానికి చంద్రన్న బీమా కింద రూ.5 లక్షల చెక్కును అందజేశారన్నారు. కొందరు రైతు లు త మకు రుణమాఫీ అందలేదని అధికారులకు తెలిపారు. కాని రాజకీయ నాయకులు మాత్రం అ ర్హులందరికీ రుణమాఫీ అందినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు ఎపిఎం, ఎఓ, ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ, సర్వేయర్, హౌసింగ్ ఎఇ, ఎన్‌ఆర్‌జిఎస్ ఇపి, పోలీసు సిబ్బంది, వైద్య, ఆరోగ్య, విద్యుత్, అంగన్‌వాడీ, ఉపాధిహామీ సి బ్బంది, టీడీపీ నాయకులు శంకరయ్య, క మిటీ మెంబరు వెంకటసుబ్బయ్య, పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్, విఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు

జన్మభూమి-మావూరులో పాల్గొన్న వేనాటి



సూళ్లూరుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 01 :మండలంలోని సామంత మల్లం పంచాయతీ గ్రామంలో మంగళవారం 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శివప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూయ గ్రామంలోని సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వికలాంగుల, వితంతువుల పెన్షన్ సమస్యలెఉ పరిష్క రిస్తామని, దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ స్పెషల్ ఆఫీసర్ డివి. రమణారెడ్డి, అన్నిశాఖల మండలాధికారులు, ఎంఆర్‌పి మునిరాజా తదితరులు హాజరయ్యారు.

ఆగని అక్రమ కలప రవాణా

దొరవారిసత్రం, మనం న్యూస్, జనవరి 02 :అక్రమంగా కలప రవాణాకు తీరప్రాంత గ్రా మాలను ఎంచుకోవడం విశే షంగా వుంది. ఈ మండలంలో తీరప్రాంత గ్రామాలైన కారికేడు, నాగి నేరి, మీజూరు తదితర గ్రామాల మీదుగా ప్రతి రోజూ ఒక లారీ అడవి కట్టెలు (కలప) రవాణా అవు తూనేవున్నా, అటవీశాఖ కాని, రె వెన్యూశాఖ వారు పట్టించుకోకపోవడం శోచనీ యం. రవాణా మార్గాలు, వ్యాపారాలు పసిక ట్టడంలో ఆరితేరిన అటవీ శాఖాధికారులు చివరకు నెలసరి మామూళ్లతో చూసీ చూడనట్లుగా వ దిలివేయడంతో లారీల ద్వారా ఇక్కడ నుంచి కలప రవాణా అవుతూనే వుంది. ఇక్కడ నుంచి తమిళనాడులోని గుమ్మడిపూడికి తరలిస్తున్నారు. కర్రతుమ్మ కట్టెలు ఒక టన్ను రూ. 3 వేల నుంచి రూ.5 వేల వరకు అక్కడ ధర పలుకుతోంది. చిట్టమూరు మండలంలోని బురదగాలి, కొత్తపాళె ం, కుమ్మరిపాళెం, మల్లాం గ్రామాల నుంచి కూడా ఇక్కడి గ్రామాల ద్వారా అక్రమ రవాణా జరుగుతోంది. మార్గమధ్యంలో పులికాట్ సరస్సు వద్ద డంపింగ్ చేసుకుని అక్కడ నుంచి తమి ళనాడుకు అక్రమ రవాణా జరుగుతూనే వుంది. దీంతో ఎంతో విలువైన వేప, కర్రతుమ్మ తదితర ర కాల చెట్లు నరకివేస్తుండడంతో పర్యా వరణానికి ముప్పు ఏర్పడే అవకా శాలున్నాయి. స్థానిక రెవెన్యూ సిబ్బంది కాని, ఫారెస్ట్ అధికారులు కాని, మామూళ్లు పుచ్చుకుని అక్రమదారులకు పరోక్షంగా సహాయడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఆగని రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 02 : నాయుడుపేట మండలం పెరికలంపాటి కండ్రిగ గ్రామం నుంచి రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. ఆ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రేషన్ డీలర్‌తో సంబంధాలు ఏర్పరచుకుని ఈ వ్యాపారాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా సేకరించిన రేషన్ బియ్యాన్ని తమిళనాడు ప్రాంతాలకు వాహనాల ద్వారా తరలిస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన కొంతమంది ఈ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంపై కొందరు అనేక ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదులపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ అక్రమ రేషన్ వ్యాపారం చేసే వ్యక్తిని పోలీసులు స్టేషన్‌కు పిలిపించి మందలించి అక్రమ వ్యాపారం చేయవద్దు అంటూ మందలించి పంపారు. అయిననూ ఆ వ్యాపారి తీరు మార్చుకోక,పెరికలంపాటి కండ్రిగ గ్రామం కేంద్రంగా ఎంచుకుని యథేచ్ఛగా అక్రమ వ్యాపారం సాగిస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. రాత్రి వేళల్లో ఈ అక్రమ వ్యాపారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీలు వచ్చి రేషన్ బియ్యం బస్తాలు తీసుకెళ్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. అసలైన నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఈ అక్రమ వ్యాపారానికి ఆజ్యం పోస్తూ పక్కదారి పడుతున్నది. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ రేషన్ బియ్యం వ్యాపారిని అడ్డుకుని, వ్యాపారులను అదుపులోకి తీసుకుని, వ్యాపారానికి సహకరిస్తున్న డీలర్లపై విచారణ జరిపి, పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నెల్లూరు

పింఛన్లు ఏవయ్యా...

వింజమూరు, మనం న్యూస్, జనవరి 02 ః ప్రత్యేక గ్రీవెన్స్‌లో అర్జీలు ఇచ్చిన అందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామన్నారని, అవి ఏవి అని మంగళవారం మండలంలోని చాకలి కొండలో జరిగిన జన్మభూమి- మావూరు కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. మూడేళ్ల కాలంపాటు మీ కార్యాలయాల్లో, సభల్లో ఇస్తామని చెప్పడం, తీరా సభల్లో మంజూరైనట్లు ప్రకటించి మరలా జన్మభూమి కమిటీలు అని చెప్పి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. దీంతో తహసిల్దార్ ఎన్.మస్తానయ్య మాట్లాడుతూ కొత్త పింఛన్లు, రేషన్ కార్డులను త్వరలో ప్రభుత్వం ఇస్తుందన్నారు. దీంతో గ్రామస్తులు శాంతించారు.జనార్ధనపురంకు తారురోడ్డుకు గాను రూ.3 కోట్ల నిధులు తెచ్చామన్నారు. రూ.4.35 కోట్లతో వింజమూరులో కొత్త ఆసుపత్రి భవన నిర్మాణాన్ని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఇచ్చిన నిధులతో నిర్మించామన్నారు. రూ.80 కోట్లతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తామన్నారు. బత్తినవారి పల్లిలో స్మశాన స్థలం ఇవ్వాలని మైనారిటీలు అడగ్గా, ఎమ్మెల్యే తహసిల్దార్‌ను స్మశాన స్థలం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.పద్మ, తహసిల్దార్ ఎన్.మస్తానయ్య, ప్రత్యేక అధికారి రామిరెడ్డి, ఆయాశాఖల అధికారులు, ప్రజా ప్రతి

.జన్మభూమిలో ఎమ్మెల్సీ వాకాటి

పెళ్లకూరు, మనం న్యూస్, జనవరి 02 ః పెళ్లకూరు మండలం తాల్వాయిపాడు గ్రామంలో మంగళవారం జరిగిన జన్మభూమి- మావూరు కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన అర్జీలలో ఆత్మగౌరవం కింద ఈ గ్రామానికి 471 మరుగుదొడ్లు, 277 పెన్షన్లు మంజూరయ్యాయని, నేడు మరలా కొత్తగా 8 అర్జీలు వచ్చాయని, వీటిని పరిశీలించి మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసా వెంకటరత్నం మాట్లాడుతూ కొందరు ఆరోపిస్తున్నట్లు ఇది తెలుగుదేశం కార్యకర్తల జన్మభూమి కాదని, పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ లబ్ధి చేకూరాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాలకు ఐఎఫ్ఎస్ ఆఫీసరైన శ్రీకాంత్‌రెడ్డిని, నోడల్ అధికారిగా నియమించారని, వారి ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. గ్రామ సర్పంచ్ గంగాబత్తిన అనూరాధ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి నోడల్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌డిఓ సేనానాయక్, ఎంపీడీఓ కెసి.నాగప్రసాద్, సిఐ మల్లికార్జున, ఎస్ఐ హనీఫ్, స్థానిక నాయకులైన గూడూరు రఘునాథరెడ్డి, వేలూరు మురళీకృష్ణారెడ్డి, రమేష్‌నాయుడు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో జన్మభూమి-మావూరు

ఆత్మకూరు, మనం న్యూస్, జనవరి 02 ః ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 13, 14, 22 వార్డులలో మంగళవారం జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. 13, 14 వార్డులకు మున్సిపల్ ఛైర్మన్ రాగి వనమ్మ అధ్యక్షత వహించగా, 22వ వార్డుకు మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో రాగి వనమ్మ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌లో రేషన్ కార్డులకు, పెన్షన్‌లకు అర్జీలు పెట్టుకోగా, అర్జీదారులకు అవి అందించామని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, షాజహాన్, మూడు వార్డుల కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఉపవాస దీక్షలు

వింజమూరు, మనం న్యూస్, జనవరి 02 ః ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వ ర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో ఉపవాస దీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంగా వున్నపుడు ప్రతిపక్ష నేతగా వున్న చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి తాను పెద్ద మాదిగను అవుతానని మాట ఇచ్చారు. మూడేళ్లు గడచినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాదిగలను విస్మరించారన్నారు. ఇకనైనా స్పందించి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలన్నారు. లేకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, రాష్ట్ర నాయకులు వడ్లపల్లి కృష్ణయ్య మాదిగ, గంగపట్ల రవిమాదిగ పాల్గొన్నారు.

ప్రాంతీయ క్యాన్సర్ ఆసుపత్రి ఏదీ...?

-విశాఖకు తరలుతుందని ప్రచారం -దిగాలుగా క్యాన్సర్ రోగులు

నెల్లూరు (కార్పొరేషన్), మనం న్యూస్, జనవరి 02 ః ప్రభుత్వ క్యాన్సర్ ప్రాంతీయ ఆసుపత్రిని రూ.40 కోట్లకు పై నిధులతో నిర్మించేందకు అప్పటి కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు చొరవతో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి నెల్లూరుకు మంజూరు చేయించారు. భవన నిర్మాణానికి తగిన డిజైన్ రూపొందించమని కూడా కేంద్రం నుంచి పచ్చ జెండా ఊపారు. కాని ఆ ప్రాంతీయ క్యాన్సర్ ఆసుపత్రికి రెక్కలు వచ్చాయి. నెల్లూరులో రెడ్‌క్రాస్ ఆసుపత్రి వుంది కదా.. అంటూ విశాఖకు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రిలో కేవలం రేడియోథెరపీ నిర్వహిస్తున్నారని, జిల్లాకు మరొక క్యాన్సర్ వైద్యశాల అవసరం వున్నప్పటికీ రాజకీయ నాయకులు ఎవరూ నోరు విప్పకపోవడంపై జిల్లా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాన్సర్ రోగులు చెన్నైకు, హైదరాబాద్‌కు వెళ్తున్నారని, కావున క్యాన్సర్ రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నెల్లూరుకు క్యాన్సర్ ప్రాంతీయ ఆసుపత్రిని నిర్మించాలని ప్రజా సంఘాలు, జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

తిరుపతి డివిజన్లో జన్మభూమి - మావూరు : సబ్ కలెక్టర్

తిరుపతి, జనవరి 02, మనం న్యూస్: తిరుపతి డివిజన్లో ఈనెల 3 న జన్మభూమి మావూరు రెండవ రోజు 52 గ్రామసభలు నిర్వహించనున్నట్లు తిరుపతి సబ్ కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి రెండవ రోజు పులిచెర్ల మండలంలోని పాళెం, కల్లూరు , పా తపేట పంచాయితీలలో చంద్రగిరి మండలం లోని ఎం.కొంగరవారిపల్లె, ముంగి లిపట్టు, ఎం. కొత్తపల్లె, మా టుమండూరు పంచాయితీలలో, పాకాల మండలంలోని అచ్చమ్మఅగ్రహారం, కే.ఒడె ్డపల్లె, కావలివారిపల్లె, పెద్దబైనపల్లె పంచాయి తీలలో, తిరుపతి రూరల్ మండలంలోని కొత్తూ రు, పాడిపేట,ముండ్లపూడి పంచాయితీలలో, తిరు పతి మునిసిపల్ కార్పోరేషన్ పరిధి లోని 2, 12, 22 , 32, 42 వార్డ్ లు, రేణిగుంట మండలంలోని ఆర్. మల్లవరం, గుత్తివారిపల్లె పంచాయితీలలో, శ్రీకాళహస్తి మండలంలోని రామలింగాపురం, కోదండరామాపురం, సుబ్బనాయుడు కండ్రిగ, బొక్కసం పాలెం, ఎగువవీధి , తొండమనాడు పంచాయితీలలో, తొట్టంబేడు మండలంలోని చోడవరం, గుండెల గుంట, పెన్నలపాడు పంచాయితీలలో, ఏర్పేడు మండలంలోని జంగాలపల్లె, పాగలి , చిందేపల్లె, పంగూరు పంచాయితీలలో శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధి లోని 5, 6,7, 8 వార్డులు, పిచ్చాటూరు మండల ంలోని అడవి శంకరాపురం , అప్పలరాజు కం డ్రిగ, పులికుండ్రం పంచాయితీలలో, సత్యవేడు మండలంలోని ఇరుగోళం,మల్లవారిపాలెం (పడ మర), కొల్లడం పంచాయితీలలో, వరద య్యాపా లెం మండలంలోని నెల్లటూరు, కడూరు, అరుదూ రు పంచాయితీలలో, బి. ఎన్ కండ్రిగ మండలం లోని కొత్తపాలెం, పార్లపల్లె, పల్లమాల పంచాయితీలలో, కే వి బి పురం మండలం లోని అంజూరు, గుంటిపేడు,సూరమాల పంచాయితీలలో , నాగలాపురం మండలం లోని బీరకుప్పం, కడివెడు పంచాయితీలలో గ్రామసభలు జరుగుతాయని ఆప్రకటనలో సబ్ కలెక్టర్ తెలిపారు.

సంక్రాంతి లోపు లబ్ధిదారులందరికి ఇళ్ళు

• కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, జనవరి 02, మనం న్యూస్ః తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉన్న నెహ్రూ లలిత కళా ప్రాంగణం నందు మంగళవారం కమీషనర్ హరికిరణ్ దామినేడు గృహాల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకంలో ఐహెచ్ఎస్‌డిపికి నిర్మించిన దామినేడు గృహ సముదాయాలు పూర్తి అయ్యే సందర్భంగా కమీసనర్ మాట్లాడుతూ దామినేడు వద్ద వున్న గృహ సముదాయాలు 61 బ్లాకులతో 1664 గృహాలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగిందన్నారు. దామినేడు గృహ



సముదాయాలను అన్ని విధాల పూర్తి అవ్వడం జరిగిందని అన్నారు. ఈ గృహాలను తిరుపతిలో నివసించే గృహాలు లేని పేదలకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ గృహాల కొరకు నమోదు చేసుకున్న లబ్ధిదారులు మంగళవారం నుంచి జనవరి 8 లోపు తాము చెల్లించవలసిన పైకమును చె ల్లిస్తే



జనవరి 10వ తేదీన లబ్ధిదారుల సమక్షంలో లాటరి పద్ధతిలో కేటాయించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి లోపల లబ్ధిదారులకి గృహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్‌తో పాటు ఉప కమీషనర్ బాలాస్వామి, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

తెప్పోత్సవ ఘాట్ నిర్మాణ పనుల పర్యవేక్షణలో మేయర్

నెల్లూరు (కార్పొరేషన్),మనం న్యూస్, జనవరి 02 ః నగరంలోని మైపాడుగేట్ సమీపంలో ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా జరిగే మల్లికార్జునస్వామి తెప్పోత్సవం ఘాట్ నిర్మాణ పనులను మంగళవారం నగర మేయర్ అబ్దుల్ అజీజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగలోనిర్వహించే పారువేట, తెప్పోత్సవం, ప్రసిద్ధ దేవాలయాల నమూనాలను తిలకించేందుకు భక్తులు విచ్చేయడం ఆచారం అని తెలిపారు. అసౌకర్యం, అపరిశుభ్రవాతవరణంతో గతంలో వుండేదని, ఆ ఇబ్బందులను అధిగమించేందుకు నెల్లూరు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘాట్ నిర్మాణానికి రూ.45 లక్షలు , మరో రూ.40 లక్షల నిధులతో ఘాట్ వద్ద పార్కు, బల్లలు, పచ్చదనంను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏడాది పొడవునా ఈ పార్కును ప్రజలు ఉపయోగించవచ్చునని అన్నారు. అన్ని పండుగలను సమానంగా ఆదరిస్తూ నె ల్లూరును



ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న కృషిలో ప్రజల భాగస్వామ్యం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ ఆలింబాషా, ఎస్ఇ రవికృష్ణంరాజు, కార్పొరేటర్లు ప్రసాద్, మామిడాల మధు, శై లజ, బాలాజీ, టీడీపీ నాయకులు షంషుద్దీన్, మాదాల వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





జన్మభూమి మాఊరు కార్యక్రమానికి సర్వం సిద్ధం

కడప, జనవరి 2 మనం బ్యూరో న్యూస్ : కడప జిల్లాలో నేటి నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జన్మభూమి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టింది. 5వ విడత జన్మభూమి కార్యక్రమం నేటి నుంచి 11వ తేదీ వరకు జరగనుంది.పులివెందులలో జరగనున్న జన్మభూమి గ్రామసభలకు నేడు చంద్రబాబు హాజరుకానున్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు టీడీపీ శ్రేణులు సన్నద్ధమయ్యారు. గతంలో మాదిరి కాకుండా ఈసారి పదిరోజుల పాటు గ్రామసభలు నిర్వహించ నున్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కలెక్టర్ బాబు రావునాయుడు జన్మభూమి కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులతో సమావేశాలతో పాటు మండల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తూ వచ్చారు. గ్రామస్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు యంత్రాంగం భాగస్వామ్యం కానుంది. జిల్లాలో 787 గ్రామపంచాయతీల్లో 256 మున్సిపల్ వార్డులో గ్రామసభలు నిర్వహిస్తారు. 13173 మందికి రేషన్‌కార్డులు, 11571 మందికి ఇంటిస్థలాలను ఇవ్వనున్నారు. ఇక చెన్నూరులో 65 మంది ట్రాన్సిజెండర్స్‌కు ఇంటిస్థలాలు ఇవ్వనున్నారు. 5వ



జన్మభూమిమాఊరు లోగో

విడత జన్మభూమి కార్యక్రమంలో గతంలో మాదిరి కాకుండా ఈ జన్మభూమి కార్యక్రమంలో ప్రతిరోజు నిర్వహించనున్నారు. గతంలో ఒక సభ పూర్తయితే మరోచోటకు వెళ్లేవారు ఈసారి పదిరోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తారు. రోజుకో సమస్యపై చర్చిస్తారు. మూడేళ్ల కాలంలో ప్రగతిని వివరించనున్నారు. గ్రామంలోని కార్యదర్శి, సర్పంచ్, ఎంపీటీసీ, అంగన్‌వాడీ, స్వయం సహాయక సంఘాలు అన్ని వర్గాల ప్రజలు సమావేశమ వుతారు. ఆరుబయట మలమూత్ర విసర్జన నిర్మూలనకు, వ్యక్తిగత మరుగుదొడ్లు, రుణమాఫీ, చంద్రన్న బీమా, పెన్షన్లు, సంక్రాంతి కానుక ప్రభుత్వ పథకాలపై చర్చించనున్నారు. జన్మభూమి అర్జీలకు రశీదులు ఇవ్వనున్నారు. సమస్యలను ఆర్థిక, ఆర్థికేతర సమస్యలుగా విభజించారు. వైద్యశి బిరాలు నిర్వహించనున్నారు. సీఎం ప్రసంగాన్ని వీక్షించేందుకు గ్రామసభల్లో టీవీలు ఏర్పాటు చేశారు. జన్మభూమి కార్యక్రమ వివరాలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. చివరి రోజు 11వ తేదీన మండల కేంద్రాల్లో ఆస్తుల పంపిణీని చేపట్టనున్నారు. తాహసీల్దార్లు, ఎంపీడీవోల నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. జన్మభూమి కార్యక్రమాన్ని తేలికగా తీసుకుంటే తిప్పలు తప్పవని కలెక్టర్ ఇప్పటికే హెచ్చ రించారు.నిఘా సమాచారం వస్తుందని హెచ్చ రించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి కలెక్టర్‌వరకు జిల్లా యంత్రాంగమంతా జన్మభూ మిపైనే దృష్టి సారించారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే జాప్ లక్ష్యం

కడప సిటీ, జనవరి 2 మనం న్యూస్ :రాష్ట్రవ్యాప్తంగా వున్న జర్నలిస్టులను సమస్యల పరిష్కారమే జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) లక్ష్యమని రాష్ట్ర కార్యదర్శి గుండ్రాది విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం జాప్ మీడియా సెంటర్‌లో ప్రధాన కార్యదర్శి రమణ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో వున్న పాత్రికేయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత 25ఏళ్లుగా జాప్ పాత్రికేయుల పక్షాన నిలబడి పనిచేస్తోందన్నారు. ఇళ్లు, ఇళ్లస్థలాలు లేక జర్నలిస్టులు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపత్రికల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేయాలన్నారు. ప్రతినియోజకవర్గంలో సభ్యత్వ నమోదును నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రాంతాల్లో పాత్రికేయులు జాప్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎన్‌యుజే సభ్యులు జ్యోతిజార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్

వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలచంద్రుడు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమంలో జిల్లా సమస్యలు పరిష్కరిస్తాం



కడప రూరల్, జనవరి 2 మనం న్యూస్ :నేటి నుంచి జిల్లాలో ప్రారంభం కానున్న జన్మభూమి కార్యక్రమంలో జిల్లా సమస్యలు పరిష్కరిస్తామని జన్మభూమి మాఊరు కార్యక్రమం జిల్లా ఇన్‌చార్జి రాష్ట్ర ఉర్దూ అకా డమీ చైర్మన్ నౌమన్ అన్నారు. మంగళవారం ఆయన కడప గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అమీర్‌బాబు, షేర్‌షావర్ పీఠాధిపతి అబ్దుల్‌ఖాదర్ సాహెబ్, నగర టీడీపీ అధ్యక్షుడు జిలానీబాష, కార్యదర్శి రాయల్‌కరీముల్లా, డైరెక్టర్ ఎస్‌దానిబాష, వజీద్, వరప్రసాద్, కరీంబాబా పాల్గొన్నారు.

తాహీర్‌ను సన్మానించిన మైనార్టీ నాయకులు

కడప సిటీ, జనవరి 2 మనం న్యూస్ : కడప నగరంలోని మారుతీ నగర్‌లో వున్న జనవికాస్ సేవా సమితి అధ్యక్షులు యస్‌యండి తాహీర్‌ను మంగళవారం మైనార్టీ నాయకులు సన్మానించారు. మారుతీనగర్‌లో వున్న జనవికాస్ కార్యాలయంలో మైనార్టీ నాయకుడు అబ్దుల్ వాజీద్ గజమాలతో సత్కరించి కేక్‌ను తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఒక సంస్థను స్థాపించి పేదలను ఆదుకోవడం గొప్పవిషయమన్నారు. మనం సంపాదించే ఆదాయంలో కొంత ఆదాయంను పేదలకు సహాయం చేయడం అనే ఆలోచన రావడం గొప్పవిషయమన్నారు. 2018 సంవత్సరంలో కూడా సేవా కార్యక్రమాలు, పేదలను ఆదుకునే కార్యక్రమాలు విరివిగా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మిత్ర పి.గౌస్‌ఖాన్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, వివిధ సంఘాల నాయకుడు సద్దాం హుస్సేన్, అమీర్‌బాషా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ సన్మాన సభలో ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్

కడప క్రైం, జనవరి 2 మనం న్యూస్ : పోలీసు శాఖకు సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన వారిని శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుదని రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆర్‌ఐ డిసెంబర్ నెలాఖరున పదవీ విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజశేఖర్, రిటైరైన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పొందిన వారిలో యస్.సయ్యద్ మియా డీసీఆర్‌బీ ఎస్సై, జె.ప్రసాదరావు డిఏఆర్ ఆర్ఎస్సై కడప, సి.సుబ్బారెడ్డి ఎఆర్‌హెచ్‌సీ 282లు ఉన్నారు.

అందరితో కలిసిపోయే వ్యక్తి ఎంఈవో నారాయణ



కడప ఎడ్యుకేషన్, జనవరి 2 మనం న్యూస్ : అందరితో కలిసిపోయే స్వభావం గల వ్యక్తి కడప ఎంఈవో నారాయణ అని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇలియాస్‌బాష అన్నారు. కడప మండల విద్యాశాఖాధికారి పాలెంనారాయణ ఇటీవల జరిగిన మండల విద్యాశాఖాధికారి ఎన్నికలలో జిల్లా ఎంఈవోల సంఘానికి అధ్యక్షు నిగా ఎన్నికైన సందర్భంగా, నూతన సంవత్సర శుబాకాంక్షలు తెలుపుతూ ఎస్టీయు నగరశాఖ సమావేశాన్ని నిర్వహించింది. మంగళవారం ఎంఆర్‌సీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిల్‌సబ్యుడు ఇలియాస్ బాష, నగర అధ్యక్షుడు మహబూబ్‌బాష, ఆర్థిక కార్యదర్శి అబ్దుల్‌వాజిద్, ఎస్టీయు రాష్ట్ర నాయకులు సనావుల్లా, రమణారెడ్డి, జిల్లా నాయకుడు హైదర్‌వలి, సాదిక్, అస్లాం, రెడ్డినాయక్, నూరుల్లా పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు పుష్పగిరి విద్యార్థులు

కడప సిటీ, జనవరి 2 మనం న్యూస్ : గత నెల 29, 30 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి 45వ జవహర్ లాల్ నెహ్రూ సైన్స్, మ్యాథ్స్, పర్యావరణ పరిరక్షణలో స్థానిక పుష్పగిరి విద్యా సంస్థలకు చెందిన జావీద్, ఖాసీంలు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్, జిల్లా మేథావి సంఘం అధ్యక్షులు యం.వివేకానంద రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మా విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించడమే కాకుండా రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ అనే విభాగంలో వీరు లో కాస్ట్ వాటర్ ప్యూరిఫైర్‌ను తయారు చేశారన్నారు. దీనికి కాను జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం బహుమతి లభించిందని తెలిపారు. పుష్పగిరి విద్యాసంస్థలు అనుక్షణం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతుందని, గతంలో ఎంతో మంది సైంటిస్టులు అసిస్టెంట్ సైంటిస్టులను ఈ విద్యా సంస్థలు అందించిందని, ఇంకా రాబోయే తరంలో కూడా అందిస్తుందని తెలిపారు. అదే విధంగా సెల్‌ఫోన్‌తో ఇంట్లో సైట్లు, ఫ్యాన్లు, కంట్రోలింగ్, లో కాస్ట్ ఎయిర్‌కూలర్ వంటి మంచి ప్రదర్శనలు పిల్లలు చేసి జిల్లా అధికారుల మన్ననలను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరికృష్ణ, సెహనాజ్, సైన్స్ అధ్యాపకులు నాగరాజు, రమేష్‌లు పాల్గొని పిల్లలకు అభినందనలు తెలిపారు.

ప్రజల వద్దకే పరిపాలన

టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి

కడప సిటీ, జనవరి 2 మనం న్యూస్ : జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో ప్రజల వద్దకే పరిపాలన అని టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని 1వ డివిజన్, పాతకడప ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రజలకు ఏదైనా అధికారుతో అవసరముంటే ఆఫీసుల చుట్టూ తిరగాలన్నారు. అలా కాకుండా ప్రజల వద్దకే పరిపాలన తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రం లోటుబడ్జెట్ ఉన్నప్పటికీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వివిధ కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ముందుకెళ్తున్నారన్నారు. అర్హులైన అన్ని కులాలకు, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో కులాల వారీగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను, సంక్షేమ ఫలాలను అందించేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ జన్మభూమి కార్యక్రమంలో గత జన్మభూమి కార్యక్రమాలలో ఇచ్చినటువంటి పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాల కొరకు ఇచ్చిన అర్జీలను పరిశీలించి ఇప్పుడు జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దుర్గా ప్రసాద్, 1వ డివిజన్ కార్పొరేటర్ చైతన్య, బాలకృష్ణ యాదవ్, విశ్వనాథ రెడ్డి, హరికృష్ణ, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



శాంతీపురం, జనవరి 02, మనం న్యూస్: ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధి పెపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సొన్నేగానిపల్లి, ఎంకె పురం, మఠం పంచాయతీల్లో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకు మునుపు మండల కేంద్రంలోని ఎన్టిఆర్ విగ్రహంకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మొదటగా సొన్నేగానిపల్లె పంచాయతీలో జన్మ భూమి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు ముఖ్యమంత్రి సందేశాన్ని విని పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయు డుకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిసెల్వీ దృష్టికి ప్రజలు పలు సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించా లని కోరారు. మండల కేంద్రమై శాంతీపురంలో చికెన్, మటన్ దుకాణాల వద్ద జాతీయ రహదారి పైకి కుక్కలు వచ్చి ప్రమాదాలకు దారితీస్తున్నాయని, వాటిని అరికట్టాలని కోరారు, అదే విధంగా అనర్హులకు ఎన్.టి.ఆర గృహాలు మంజూరు చేశారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్పందించిన సబ్ కలెక్టర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి చికెన్,మటన దుకాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. అలాగే అనర్హులకు మంజూ రు చేసిన ఇళ్లను రద్దు పరచి అర్హులకు అందేవిధంగా చర్యలు చేపట్టమని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీడీసీఎంఎస్ చేర్మెన్ శ్యామరాజు, రెస్కో చేర్మెన్ మునిరత్నం, మండల ప్రత్యేక అధికారి దుర్గా ప్రసాద్, ఎంపిపి పుష్ప, జెడ్పీటీసీ శకుంతల, వైస్ ఎంపిపి ఉదయ్, రెస్కో డైరెక్టర్లు విశ్వ, జయరామిరెడ్డి, వెంకటేశు, ఏఎంసీ డైరెక్టర్లు నాగభూ షణం, రామక్రిష్ణప్ప, గోవిందరాజులు, సర్పంచు కళావతమ్మనా రాయణప్ప, నాయ కులు ఉయ్యాల జయరామిరెడ్డి, కేశవులు, శేఖర్, ఎంకె పురం సర్పంచు జయమ్మరామక్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి సేవలో ఉడిపి పీఠాధిపతి శ్రీ విద్యాధీష శ్రీపాద స్వామి



తిరుచానూరు,జనవరి2, మనం న్యూస్:తిరుచానూరు అమ్మవారి సేవలో మంగళవారం మధ్యాహ్నం ఉడిపి పీఠాధిపతి శ్రీ విద్యాధీష శ్రీపాద స్వామి వారు తమ శిష్య బృందంతో కలసి పాల్గొన్నారు.వీరిని ఆలయ ఆధికారులు అర్చకులు శఠారి స్వాగతంతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారు ద్వజస్థంభం నమస్కరించి ఆలయంలోకి ప్రవేశించారు. అనంతరం ఆలయ అర్చకులు వీరికి కుంకుమ అరచన తో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసా రు.తరువాత ఆశీర్వాద మండపము వద్ద సూపరింటెండెంట్ రవి వీరికి తీర్థప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బాబు స్వామి,సూపరింటెండెంట్ రవి,ఆర్జిత ఇన్స్పెక్టర్ గురవయ్య పాల్గొన్నారు.

జన్మభూమిని తక్కువ చేస్తే చర్యలు తప్పవు

రెడ్డికడప, జనవరి 2 మనం బ్యూరో న్యూస్ : జన్మభూమి ఆశా మాషీ కాదని, ఈ మారు జరుగుతున్న జన్మభూమికి ప్రత్యేకత ఉంది. ప్రజా సమస్యలను ఏ రోజుకారోజు ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూసి నేరుగా అర్జీదారులతోనే మాట్లాడుతారు. ఇందుకోసం ప్రతి గ్రామ సభలలో అధికారులు మినిట్స్ బుక్, గ్రీవెన్స్ రిజిష్టర్ నిర్వహించాలి. ఒకవేళ ఈ విషయాలలో ఎవరు సరిగా పనిచేయకపోయినా వారి సంగతి తేలుస్తా.... అవసరమైతే సస్పెండ్ చేస్తా....నని జిల్లా కలెక్టర్ బాబురావు నాయుడు అధికారులను హెచ్చరించారు. మండలంలోని బయనపల్లెలో మంగళవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మినిట్స్, గ్రీవెన్స్ రిజిష్టర్ నిర్వహణపై డిప్యూటీ తహశీల్దార్‌ను రిజిష్టర్ నిర్వహణ ఎలా చేస్తున్నారని ప్రశ్నించడం జరిగింది. దీంతో ఆమె నుండి సరైన సమాధానం రాకపోవడంతో కలెక్టర్ మండిపడ్డారు. ప్రజలు జన్మభూమిలో ఇచ్చే ఫిర్యాదులు ఎంతో విలువైనవని, ఇంకా రిజిష్టర్‌లో నమోదు చేయలేని విధంగా మీరు ఉంటే ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే ఫిర్యాదు కోసం నోడల్ టీమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్క్‌ఫెడ్ యండి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ వికాసం, వ్యక్తిత్వ వికాసం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ పరంగా ఆర్థిక పరిపుష్టిని సాధించాలని, రేషన్ కార్డులు, పెన్షన్లు, పక్కా గృహాలు ఎవరికైనా వస్తాయని, అయితే వ్యవసాయపరంగా ఉన్న మండలంలో మంచి దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. కమలాపురం తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పుత్తా నరసింహ్మారెడ్డి మాట్లాడుతూ కొండపేట గ్రామానికి కోటి రూపాయల సబ్సిడీ రుణాలు ఇచ్చామని, సిమెంటు రోడ్లు, పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు అలాగే మరికొందరు పక్కా గృహా లు, పెన్షన్లు కావాలని, మరుగుదొడ్ల బిల్లులు కూడా సరిగారాలేదని ఆయ న దృష్టికి తేగా పుత్తా వారికి సమాధానం చెప్పడం జరిగింది. అనంతరం మార్క్‌ఫెడ్ యండి ప్రజలకు చంద్రన్న కార్డులు, కొత్త రేషన్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని గర్భవతులను ఆశీర్వదించారు. అలాగే స్థానిక ఆలయంలో ఉమామహేశ్వరుని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ దేవేందర్ రెడ్డి, అసిస్టెంట్ లేబర్ కమీషనర్, మండల ఇన్‌ఛార్జ్ పెంచ లయ్య, కడప మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఇందిరెడ్డి శివారెడ్డి, ఎంపీపీ యం. బాలమ్మ, మండల ఉపాధ్యక్షుడు కల్లూరి విజయ్ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ చీర్ల ఉమాదేవి, తహశీల్దార్ సత్యానందం, ఎంపీడీఓ మహబూబ్ బీ, నేతలు తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి (బుజ్జన్న), సర్పంచ్ బాషా, మార్కె ట్ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, ఏఈలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



